

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 219 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 17 డిసెంబర్ 2025 | వెల : 4/-



## ఏ బిల్లునూ ఇష్టారాజ్యంగా మార్చకూడదు


- ఎవరైనా వ్యక్తిగత అభిలాష, పక్షపాతం, స్వేచ్ఛ ఆధారంగా చట్టాలు చేయకూడదు
- గ్రామీణ ప్రజలకు ఉపాధి హామీ ఇచ్చే జీ- రామ్- జీ పథకాన్ని రద్దు చేసి కొత్త బిల్లుతో భర్తీ చేయడం అన్యాయం
- గ్రామీణ ఉపాధి హామీ పథకం దేశంలోని కోట్లాది కుటుంబాలకు రక్షణ కవచం.
- కాంగ్రెస్ సీనియర్ నేత ప్రియాంకా గాంధీ వాద్రా

## మావోయిస్టు హింసాత్మక ఘటనలు 89 శాతం తగ్గుముఖం



- కేంద్ర మంత్రి నిత్యానంద్ రాయ్
- 2010లో గరిష్ఠంగా 1,936 ఘటనలు నమోదవగా.. 2025 నాటికి 222కు చేరాయి
- వామపక్ష తీవ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు తీసుకువచ్చిన జాతీయ విధానం-కార్యచరణ ప్రణాళిక సమర్థవంతంగా అమలవుతోంది
- గిరిజన, మారుమూల ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టడం మావోయిజం మూల కారణాలను పరిష్కరించింది

## ఆస్ట్రేలియా తరహాలో భారత్‌లోనూ కాల్పులు జరిగే అవకాశం



- ఇంటెలిజెన్స్ హెచ్చరిక
- ఆస్ట్రేలియాలోని బాండీ బీచ్‌లో తండ్రీకొడుకుల కాల్పులు, 16 మంది మృతి
- ఐసిస్ భావజాలంతోనే ఈ దాడికి పాల్పడినట్లు నిర్ధారణ
- భారత్‌లో న్యూ ఇయర్ వేడుకల లక్ష్యంగా దాడులు జరగొచ్చని నిఘా వర్గాల హెచ్చరిక
- దాడికి పాల్పడిన ఉగ్రవాదులు భారత పాస్‌పోర్టులు వాడినట్లు వెల్లడి
- గోవా వంటి పర్యాటక ప్రాంతాల్లో భద్రత కట్టుదిట్టం చేయాలని సూచన

## 9 కేంద్రీయ, 16 నవోదయ విద్యాలయాలను మంజూరు చేయండి



- కేంద్రానికి రేవంత్ విజ్ఞప్తి
- ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన
- కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్‌తో భేటీ
- 4 లక్షల మందికి మెరుగైన విద్య అందుతుంది
- యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లకు పెట్టే ఖర్చును ఎస్ఆర్బీఎం పరిధి నుంచి తొలగించాలి
- తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను సోనియాకు అందించిన సీఎం
- ఐఐఎం ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేస్తే అవసరమైన వసతులు కల్పిస్తాం

హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్‌తో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌ను నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి అందజేశారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లకు పెట్టే ఖర్చును ఎస్ఆర్బీఎం పరిధి నుంచి తొలగించాలని రేవంత్ కోరారు. అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్?తో సీఎం సమావేశమయ్యారు. తెలంగాణలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు సహకరించాలని రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిశారు. ఈ భేటీలో తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌ను కేంద్ర మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణలో 105 యంగ్ ఇండియా - మిగతా3లో



## ప్రధాని మోదీతో భేటీ విషయాలను లీక్ చేసిందెవరు

- ప్రధానమంత్రి నరేంద్రమోదీతో తెలంగాణ బీజేపీ ఎంపీల సమావేశంపై వచ్చిన లీకులపై కిషన్‌రెడ్డి ఆగ్రహం
- మోదీతో చర్చించిన విషయాలు బయటకు ఎలా వచ్చాయి
- ఎవరో కావాలనే ఈ విషయాలను లీకు చేశారు
- ఈ సమావేశంలో ప్రస్తావించిన అంశాలను బయటకు చెప్పొద్దని మోదీ చెప్పారు

ఢిల్లీ

ప్రధానమంత్రి నరేంద్రమోదీతో ఇటీవల తెలంగాణ బీజేపీ నేతలు సమావేశం అయిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో నేతలకు పలు కీలక అంశాలపై ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారు. అయితే ఈ భేటీలో ప్రస్తావించిన విషయాలు బయటకు వచ్చాయి. ఈ విషయంపై ఢిల్లీ వేదికగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీతో తెలంగాణ బీజేపీ ఎంపీల సమావేశంపై వచ్చిన లీకులపై కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీతో చర్చించిన విషయాలు బయటకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. - మిగతా3లో




## థాయ్-కంబోడియా సరిహద్దు వివాదం..

- తీవ్రమవుతున్న ఘర్షణలు.. థాయ్‌లాండ్ కీలక డిమాండ్
- కాల్పుల విరమణపై ముందు కంబోడియానే ప్రకటించాలని థాయ్‌లాండ్ డిమాండ్
- తమ భూభాగంపై కంబోడియానే దాడికి పాల్పడిందని ఆరోపణ
- సరిహద్దు ఘర్షణల్లో ఇప్పటివరకు 32 మంది మృతి
- దాదాపు 8 లక్షల మంది ప్రజలు నిరాశ్రయులుగా మారిన వైనం

## మా ఆదివాసీ దేవుళ్ల జోలికొస్తే ఊరుకునేది లేదు

- మంత్రి సీతక్క హెచ్చరిక
- రెండు విడతల పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయన్న మంత్రి
- ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటిందన్న సీతక్క
- పూర్తిస్థాయి నిధులు గ్రామాలకు అందాలనే ఉద్దేశంతో ఎన్నికలు నిర్వహించినట్లు వెల్లడి
- సమ్మక్క-సారలమ్మ జాతర, ఆదివాసీ సంస్కృతి, ఆత్మగౌరవంపై తప్పుడు వ్యాఖ్యలు చేసి, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయి

హైదరాబాద్

మా ఆదివాసీ దేవుళ్ల జోలికి వచ్చినా, మా అస్థిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినా ఊరుకునేది లేదని తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క హెచ్చరించారు. ఈరోజు ఆమె మీడియాతో మాట్లాడుతూ, సమ్మక్క-సారలమ్మ జాతర, ఆదివాసీ సంస్కృతి, ఆత్మగౌరవంపై తప్పుడు వ్యాఖ్యలు చేసి, ప్రజలను - మిగతా3లో





## మోదీకి ఆ రెండు అంశాలు అసలే గిట్టవు

- గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై రాహుల్ గాంధీ ఆగ్రహం
- రాహుల్ గాంధీ ఆలోచనలు, పేదల హక్కులు మోదీకి నచ్చవని వ్యాఖ్య
- ఈ పథకాన్ని బలహీనపరచాలని పదేళ్లుగా చూస్తున్నారని ఆరోపణ
- గాంధీజీ గ్రామ స్వరాజ్యం ఆలోచనలకు ప్రతిరూపమే గ్రామీణ ఉపాధి హామీ పథకం

## పంచాయతీ పోరులో కోవర్టుల గుబులు

- తలపట్టుకుంటున్న అభ్యర్థులు
- ప్రత్యర్థులకు ఎప్పటికప్పుడు వ్యూహాల సమాచారం
- గడిచిన రెండు దశల్లో కోవర్టుల ప్రభావంతో పరాభవం
- మూడో విడతలోనూ అభ్యర్థుల ఆందోళన




హైదరాబాద్

పంచాయతీ ఎన్నికల్లో ఇక తుదిపోరు మాత్రమే మిగిలింది. మూడు దశల్లో జరగాల్సిన ఎన్నికల్లో ఇప్పటికే రెండు విడతలు పూర్తయ్యాయి. ఆఖరి విడత ఎన్నికలకు ప్రచారానికి సైతం సోమవారం సాయంత్రంతో తెర పడింది. గడిచిన రెండు దశల ఎన్నికల ఫలితాలను గమనిస్తే, ఆఖరి విడత బరిలో నిలిచిన అభ్యర్థులకు కోవర్టుల గుబులు పట్టుకుంది. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు వ్యూహ, ప్రతివ్యూహాల విషయాల పట్ల ఎంత గోప్యంగా వ్యవహరించినా ప్రత్యర్థులకు సులువుగా తెలిసిపోతున్నా యి. దీంతో వారి బలాలు, బలహీనతలతో పాటు ఇతర వ్యూహాలు కూడా ప్రత్యర్థులకు చేరుతున్నాయనే సందేహంతో అభ్యర్థులు భయాందోళనకు గురవుతున్నారు. పార్టీకి మద్దతు తెలుపుతూనే, ప్రత్యర్థులకు సమాచారమిస్తూ తమను బలహీన పరుస్తున్న కోవర్టులతో అభ్యర్థులు తలలు పట్టుకుంటు న్నారు. సొంత పార్టీలోనే ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో తెలియక అయోమయానికి గురవుతున్నారు. ఇరు వర్గాల్లోని ముఖ్యమైన వారి బలహీనతలను ఆసరాగా చేసుకొని తమవైపుకు మళ్లించికునే ప్రయత్నాలు జరుగుతున్నా, వాటిని అడ్డుకోవడం అభ్యర్థులకు కత్తిమీద సాములా మారింది. ఎప్పటికప్పుడు కోవర్టులు సమాచారాన్ని చేరవేస్తుండటంతో పోటీదారులు నిరత్సాహం - మిగతా3లో




## నేషనల్ హెరాల్డ్ కేసులో బిగ్ రిలీఫ్

- సోనియా, రాహుల్ గాంధీలకు బిగ్ రిలీఫ్ ఊరట
- నేషనల్ హెరాల్డ్ కేసులో చార్జ్‌షీట్‌ను ఈడీ అధికారులు దాఖలు చేసిన విషయం తెలిసిందే.
- ఈ కేసును పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది.
- కేవలం ఓ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు జరుగుతోంది

# పెరిగిన స్టైపెండ్ లపై గళమెత్తిన వ్యవసాయ వర్సిటీ విద్యార్థులు

**పీజీ,పీహెచ్డీ విద్యార్థుల స్టైఫండ్ విడుదలలో ప్రభుత్వం జాప్యం..**

**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఉగ్రరూపం దాల్చిన విద్యార్థుల ఆందోళన...**





**రాజేంద్రనగర్,డిసెంబర్16(సూర్యరేఖ)** తెలంగాణ వ్యవసాయానికి వెన్నెముకగా నిలుస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థుల ఆందోళనతో అట్టుడికింది. పెంచిన పీజీ,పీహెచ్డీ స్కాలర్ స్టైఫండ్లను తక్షణమే విడుదల చేయాలంటూ పీజీ,పీహెచ్ డీ రీసెర్చ్ స్కాలర్లు యూనివర్సిటీ ప్రాంగణంలో తీవ్ర నిరసనకు దిగారు. గత కొన్నేళ్లుగా పెరిగిన జీవన వ్యయాలు,పరిశోధన ఖర్చులు,సెమిస్టర్ ఫీజుల భారం భరిస్తూ అల్లాడుతున్న విద్యార్థులు,స్టైపెండ్ పెంపు కోసం ప్రభుత్వానికి,వర్సిటీ అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నా ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఖాతాల్లో జమ కాకపోవడం విద్యార్థుల ఆగ్రహానికి కారణమైంది.వర్సిటీ వీసీ డాక్టర్ అల్దాస్ జానయ్య బాధ్యతలు చేపట్టిన అనంతరం పీజీ,పీహెచ్డీ విద్యార్థుల స్టైఫండ్ను పెంచుతూ విశ్వవిద్యాలయం అధికారిక సర్క్యులర్ కూడా జారీ చేసింది. అంతేకాదు ఈ పెరిగిన స్టైపెండ్ను యూనివర్సిటీ బడ్జెట్ నుంచే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా,ప్రభుత్వం జోక్యం చేసుకొని నిధుల విడుదలను అడ్డుకోవడం విద్యార్థుల పాలిట శాపంగా మారిందని వారు మండిపడ్డారు. స్టైపెండ్





విడుదల కాకపోవడంతో సెమిస్టర్ ఫీజులు కట్టలేక,ప్రయోగాలు చేయలేక ఫీల్డ్ వర్క్,రీసెర్చ్ ట్రయల్స్ కు ఆటంకం కలుగుతుందని కుటుంబాలపై ఆర్థిక భారం మోపాల్సిన పరిస్థితి వచ్చిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రైతులకు సేవలందిస్తూ,కొత్త విత్తన రకాల అభివృద్ధి పరిశోధనలు,ఎక్స్టెన్షన్ కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తున్న పీజీ,పీహెచ్డీ స్కాలర్లు లేకపోతే వ్యవసాయ విశ్వవిద్యాలయాలే లేవని విద్యార్థులు స్పష్టం చేశారు.ఒకవైపు ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వేల కోట్ల రూపాయల నిధులు విడుదల చేసే ప్రభుత్వం,అదే రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని ముందుండి నడిపిస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థుల విషయంలో మాత్రం చిన్నచూపు చూపడం దుర్మార్గమని విద్యార్థులు తీవ్రంగా విమర్శించారు.రాష్ట్రానికి అన్నం పెట్టే రైతుకు తాము జ్ఞానం అందిస్తున్నామని,మాకు మాత్రం ఆకలి అని ప్రశ్నించారు.పలుమార్లు మంత్రులు అధికారులను కలిసినా స్పందన లేకపోవడంతోనే బైఠాయించి,ఉగ్ర నిరసనకు దిగాల్సి వచ్చిందని విద్యార్థులు స్పష్టం చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి చూపి,యూనివర్సిటీ జారీ చేసిన సర్క్యులర్ను వెంటనే అమలు చేస్తూ పెరిగిన పీజీ,పీహెచ్డీ స్టైపెండ్లను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యవసాయ భవిష్యత్తును మోస్తున్న రీసెర్చ్ స్కాలర్లను నిర్లక్ష్యం చేయడం చదువుతున్న విద్యార్థులు అందరూ గ్రామీణ వెనుకబడిన బీసీ ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ విద్యార్థులు పట్ల ఆర్థిక భారం మోపడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలని విద్యార్థుల గర్జనతో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంగణం మార్మోగింది.

# మూడవ విడత పంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు

**శాంతియుత,స్వేచ్ఛాయుత,నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణే లక్ష్యం..**
**పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**మంచిర్యాల,డిసెంబర్15(సూర్యరేఖ)**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో బుధవారం జరగనున్న మూడవ విడత పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ మూడవ విడత సుల్తానాబాద్ ఎలిగేడు పెద్దపల్లి,ఓదెలలలో మూడవ విడుత 04 మండలాలలో 91గ్రామపంచాయతీలు 852 పోలింగ్ కేంద్రాలలో,121పోలింగ్ లొకేషన్స్, మంచిర్యాల జోన్ పరిధిలో మంచిర్యాల జోన్ పరిధిలో భీమారం చెన్నూర్ జైపూర్, కోటపల్లి, మందమర్రి 05మండలాలలో 102 గ్రామపంచాయతీలు,868 పోలింగ్ కేంద్రాలలో, 128పోలింగ్ లొకేషన్స్ మొత్తంగా పోలీస్ కమిషనరేట్ పరిధిలో 1720 మొత్తం పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు-1167, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు-563 ఉన్నాయి.

**మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు..**

డీసీపీ 02,ఏసీపీ 07,సీఐలు 32,ఎస్ఐలు 97, ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు 270,కానిస్టేబుళ్లు 520,హోం గార్డులు 240,ఆర్మడ్ సిబ్బంది 190, క్యూఆర్ టి టీమ్స్ 54,రూట్ మొబైల్ పార్టీలు 57, మిగతా సిబ్బంది సుమారు 200 మంది,మొత్తంగా సుమారు1700 మంది పోలీస్ భద్రతా సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. సున్నితమైన (క్రిటికల్),అత్యంత సున్నితమైన పోలింగ్ కేంద్రాల్లో సిబ్బంది ఏర్పాటుతో పాటు స్ట్రైకింగ్ ఫోర్స్,స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్,క్విక్ రెస్పాన్స్ టీమ్స్ను సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు.ఓటింగ్, కౌంటింగ్ సమయంలో పరిస్థితిలను నిరంతరం గమనిస్తూ ప్రత్యేక నిఘా



ఉంచడం జరిగింది అని తెలిపారు.ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు, బెదిరింపులు గొడవలు అక్రమ మద్యం,డబ్బు పంపిణీ వంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని,రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రజలు పోలీసులకు సహకరించాలని సీపీ విజ్ఞప్తి చేశారు.

# ఆధార్, పార్సిల్ అంటూ మహిళా టెకీని బెదిరించి రూ. 2 కోట్ల మోసం

డిజిటల్ అరెస్ట్ మోసానికి బలవుతున్న బాధితులు సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. నకిలీ అధికారుల వలలో పడి బాధితులు కోట్ల రూపాయలను నష్టపోతున్నారు. బాధితుల్లో విద్యాధికులే ఎ క్కువగా ఉండటం మరింత విచారకరం. తాజాగా బెంగళూరుకు చెందిన ఐటీ ఉద్యోగి 2 కోట్ల విలువైన ఆస్తులను అమ్ముకున్న వైనం ఆందోళన రేపుతోంది. బెంగుళూరుకు చెందిన ఒక సాఫ్ట్వేర్ నిపుణురాలు బబితా దాస్ డిజిటల్ అరెస్ట్ స్కామ్లో రూ. 2 కోట్లు నష్టపోయింది. నకిలీ పోలీసుల డిమాండ్లను నెరవేర్చేందుకు తను ఉంటున్న ఇంటినీ, మరో రెండు ప్లాట్లను తెగనమ్ముకుంది. బాధితురాలు ఒక సాఫ్ట్వేర్ కంపెనీలో పనిచేస్తూ, తన 10 ఏళ్ల కొడుకుతో కలిసి విజ్ఞాన్ నగర్లోని ఫ్లాట్లో నివసిస్తోంది బబితా. జూన్లో, కొరియర్ అధికారిగా నటిస్తున్న ఒక వ్యక్తి నుండి ఆమెకు ఫోన్ వచ్చింది. ఆమె ఆధార్ కార్డుకు సంబంధించిన ఒక అనుమానాస్పద లగేజీని తాము స్వాధీనం చేసుకున్నట్లు నమ్మించాడు. ఆ కాల్ను తక్షణమే ముంబై పోలీసు అధికారులుగా చెప్పుకుంటున్న మరో కేటుగాళ్లకు బదిలీ చేశాడు. అరెస్టు చేస్తామని బెదిరించి, ధృవీకరణ పూర్తయ్యేవరకు బయటకు వెళ్లకూడదని హెచ్చరించారు. మోసగాళ్లు ఒక నిర్దిష్ట మొబైల్ అప్లికేషన్ను ఇన్స్టాల్ చేయాలని బెదిరించారు. తమకు సహకరించి అలా చేయకపోతే, కొడుకువిషయంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. తాము చెప్పినట్టుగా చెల్లింపులు చేసి, ఆ తరువాత పోలీసుల ద్వారా తిరిగి పొందవచ్చని నమ్మబలికారు. దీంతో బిడ్డ భవిష్యత్తు గురించి భయపడిపోయిన ఆమె వాళ్లు చెప్పినట్టే చేసింది. తక్కువ ధరకే మలూరు లోని రెండు ప్లాట్లను , ఇటు తాను ఉంటున్న విజ్ఞాన్ నగర్ ఫ్లాట్ను కూడా అమ్మేసింది. తద్వారా వచ్చిన సొమ్మును ను మోసగాళ్ల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేసింది. దీంతో పాటు ఆమె బ్యాంకు నుండి రుణం కూడా తీసుకుని సుమారు రూ. 2 కోట్లు మోసగాళ్లకు చెల్లించింది. ఆ తరువాత మోసగాళ్లు తరువాత డబ్బును తిరిగి పొందడానికి సమీపంలోని పోలీస్



స్టేషన్కు వెళ్లమని చెప్పి, అకస్మాత్తుగా కాల్ కట్ చేశారు. ఆ తర్వాత యథావిధిగానే వారి ఫోన్లు స్విచ్ ఆఫ్ అయ్యాయి. దీంతో మోసపోయానని గ్రహించిన ఆమె వైట్ఫీల్డ్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు డిజిటల్ అరెస్ట్ స్కామ్పై దర్యాప్తు ప్రారంభించారు.

## ఏ బిల్లునూ ఇష్టారాజ్యంగా మార్చకూడదు

**న్యూఢిల్లీ:** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును కేంద్ర ప్రభుత్వం మారుస్తున్న సంగతి తెలిసిందే. ఆ పథకానికి వికసిత్ భారత్ - జీ- రామ్- జీ (గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్)) పేరును పెట్టింది. దీనికి సంబంధించిన బిల్లును పార్లమెంటులో సోమవారం ప్రవేశపెట్టారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీలు నిరసన తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్త బిల్లును తీసుకురావాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై కాంగ్రెస్ సీనియర్ నేత ప్రియాంకా గాంధీ వాద్రా తీవ్రంగా స్పందించారు. ఈ బిల్లు చట్టాన్ని బలహీనపరుస్తుందని, వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఎవరైనా వ్యక్తిగత అభిలాష, పక్షపాతం, స్వేచ్ఛ ఆధారంగా చట్టాలు చేయకూడదని ప్రియాంకా గాంధీ అన్నారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి హామీ ఇచ్చే పథకాన్ని రద్దు చేసి కొత్త బిల్లుతో భర్తీ చేయడం అన్యాయమని ఆమె పేర్కొన్నారు. ఈ బిల్లు రైతులు, కార్మికులు, గ్రామీణ కుటుంబాల జీవనోపాధిని దెబ్బతీస్తుందని ఆమె హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లుకు వ్యతిరేకంగా బలమైన నిరసన వ్యక్తం చేస్తోంది. గ్రామీణ ఉపాధి హామీ పథకం దేశంలోని కోట్లాది కుటుంబాలకు రక్షణ కవచం. దానిని బలహీనపరచడం ప్రజల హక్కులను హరించడం అవుతుందని పార్టీ నేతలు పేర్కొన్నారు. కాగా ఈ బిల్లుపై రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది.

**గాంధీ పేరు తొలగించడం అనైతికం: థరూర్ వ్యాఖ్యలు**

కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ ఈ నిరసనకు మద్దతు తెలిపారు. రాముడి పేరును రాజకీయ ప్రయోజనాల కోసం అపవిత్రం చేయొద్దు అంటూ కేంద్రాన్ని కోరారు. ప్రజల జీవనోపాధి కోసం రూపొందించిన పథకానికి పేరు మార్చడం అనైతికమని ఆయన పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం పేరు మార్చే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. ప్రజల హక్కులను కాపాడే పథకాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించరాదని స్పష్టం చేశారు. ఈ మేరకు పార్లమెంటులో మహాత్మా గాంధీ విగ్రహం ముందు కాంగ్రెస్ ఎంపీలు నిరసన చేపట్టారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి పేరు మార్చడాన్ని వ్యతిరేకిస్తూ ర్యాలీ నిర్వహించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పేరును తొలగించి "జిరాంజీ"గా మార్చడాన్ని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండించారు.

## ఆస్ట్రేలియా తరహాలో భారత్లోనూ కాల్పులు జరిగే అవకాశం..




ఆస్ట్రేలియాలోని సిడ్నీ బాండీ బీచ్లో జరిగిన ఉగ్రదాడి భారత్లో కలకలం రేపింది. ఈ దాడి నేపథ్యంలో దేశంలోని నిఘా వర్గాలు అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేశాయి. ముఖ్యంగా నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న తరుణంలో ఐసిస్ ప్రేరేపిత ఉగ్రవాదులు పలు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకోవచ్చని హెచ్చరించాయి. ఆస్ట్రేలియాలో హనుక్కా పండగ మొదటి రోజున, 50 ఏళ్ల తండ్రి, 24 ఏళ్ల కొడుకు జరిపిన కాల్పుల్లో 16 మంది ప్రాణాలు కోల్పోయారు. నిందితులు సాజిద్ అక్రమ్, నవీద్ అక్రమ్లుగా గుర్తించారు. వీరు ఐసిస్ తీవ్రవాద భావజాలంతో ప్రభావితమయ్యారని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ స్వయంగా ధృవీకరించారు. విచారణలో ఈ తండ్రీకొడుకులు భారత పాస్పోర్టులపై ప్రయాణించినట్లు, గత నెల ఫిలిప్పీన్స్ను సందర్శించినట్లు తేలడం ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత నిఘా సంస్థలు (ఐబీ) భద్రతను కట్టుదిట్టం చేయాలని రాష్ట్రాలకు సూచించాయి. సిడ్నీ దాడిని ఒక ఉదాహరణగా చూపి, ఐసిస్ అనుబంధ గ్రూపులు ఆన్లైన్లో యువతను రెచ్చగొట్టే ప్రమాదం ఉందని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో ర్యాడికలైజేషన్ డ్రైవ్లు కొనసాగుతున్నాయని నివేదికలు చెబుతున్నాయి. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధాన్ని కూడా ఉగ్రవాద సంస్థలు నియామకాలకు ఒక సాధనంగా వాడుకుంటున్నాయి. నూతన సంవత్సర వేడుకలకు భారీగా జనం తరలివచ్చే గోవా వంటి రాష్ట్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నిఘా వర్గాలు తెలిపాయి. గతంలో ఫరీదాబాద్ కేంద్రంగా పనిచేసిన జైషే మహ్మద్ ప్రేరేపిత మాడ్యూల్ ఢిల్లీలో దాడికి పాల్పడిన విషయాన్ని అధికారులు గుర్తుచేస్తున్నారు. పోలీసులు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ఉగ్రవాదులు దాడులకు తెగబడే ప్రమాదం ఉందని, అందుకే అప్రమత్తత అత్యవసరమని ఓ సీనియర్ అధికారి తెలిపారు.

## నేషనల్ హెరాల్డ్ కేసులో బిగ్ రిలీఫ్

**ఢిల్లీ :** నేషనల్ హెరాల్డ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ రాహుల్ గాంధీలకు ఊరట దక్కింది. నేషనల్ హెరాల్డ్ కేసులో చార్జ్షీట్ను ఈడీ అధికారులు దాఖలు చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ కేసును పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది. నేషనల్ హెరాల్డ్ కేసులో కొత్తగా నమోదైన ఎఫ్ఐఆర్తో వచ్చే సమస్యలను పరిగణనలోకి తీసుకోవడానికి ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు దర్యాప్తు ఏ ఎఫ్ఐఆర్ ఆధారంగా విచారిస్తున్నారని ప్రశ్నించింది. కేవలం ఓ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు జరుగుతోందని పేర్కొంది. ఈ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఇతర నిందితులు ఈ దశలో ఎఫ్ఐఆర్ కాపీని పొందేందుకు అర్హులు కారని కూడా న్యాయస్థానం స్పష్టం చేసింది. అయితే, ఈ విషయంలో తదుపరి దర్యాప్తు కొనసాగించడానికి ఈడీ అధికారులకు అనుమతి ఇచ్చింది. ఈ కేసు బీజేపీ నేత సుబ్రమణియన్ స్వామి చేసిన ప్రైవేట్ ఫిర్యాదు, మేజిస్ట్రేట్ సమన్ల ఆదేశాలసారంగా పరిగణనలోకి తీసుకున్నట్లు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ప్రస్తావించింది. ఎఫ్ఐఆర్ నుంచి కాదని ఈ క్రమంలో విచారణ చేపట్టలేమని స్పష్టం చేసింది.

## మోదీకి ఆ రెండు అంశాలు అసలే గిట్టవు



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) పేరు మార్పుపై లోక్సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి రెండు అంశాలు అసలే గిట్టవని ఆయన అన్నారు. ఒకటి రాహుల్ గాంధీ ఆలోచనలు, రెండోది పేదల హక్కులంటే ఆయనకు ఇష్టం ఉండదని విమర్శించారు. గాంధీజీ గ్రామ స్వరాజ్యం ఆలోచనలకు ప్రతిరూపమే గ్రామీణ ఉపాధి హామీ పథకమని, అలాంటి పేరు మార్పు సముచితం కాదని అభిప్రాయపడ్డారు. ఈ పథకం పేరు మార్పు బిల్లు మహాత్మా గాంధీ ఆలోచనలకు అవమానమని ఆయన అభివర్ణించారు. 2014 నుంచి ఈ పథకాన్ని బలహీనపరిచేందుకు కుట్రలు జరుగుతున్నాయని మోదీపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు ఈ ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ వస్తోందని పేర్కొన్నారు. ఇప్పుడు ఏకంగా ఆ పథకాన్ని పూర్తిగా తుడిచిపెట్టాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు.

# నాపై అభియోగాలు అబద్ధం

**కొందరు సొంత పార్టీ వాళే నాపై కుట్రలు..**
**కాంగ్రెస్ పార్టీకి అధినాయకత్వానికి కట్టుబడి ఉన్నాం..**
**అభ్యర్థి గెలుపు ఓటమి నాపై రుద్దడం ఖండిస్తున్నాం..**
**కాట్రాల కాంగ్రెస్ యువ నాయకుడు..**





**రామాయంపేట,డిసెంబర్16(సూర్యరేఖ)** స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో పేట మండలంలోని కాట్రాల గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి అల్లాడి లావణ్య రమేష్ కొద్ది మెజార్టీతో ఓడిపోవడానికి కారణం తనపై అభియోగాలు మోపి దుర్భాషలాడుతున్నారని కాట్రాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువత నాయకుడు కమ్మ రమేష్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ...తాను కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే రోహిత్ రావుకు హనుమంతురావుకు సదా పెట్టుబడి ఉన్నాను అన్నారు.వారి సహకారంతో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆసుపత్రి చార్జీలు ఇప్పించడం జరిగిందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోవడానికి తానే కారణమని టార్గెట్ చేసి ప్రచారం చేస్తున్నారన్నారు.ప్రచారం చేస్తున్న వారు కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం సేవ చేశారని అభ్యర్థికి కనీసం ఓట్లు వేయించలేదని ఆయన అన్నారు.వారు పోటీ చేసిన స్థానాల్లో కనీసం10 ఓట్లు కూడా రాబట్టలేకపోయారని విమర్శించారు. అనవసరంగా కొందరు తనపై కావాలని,కాంగ్రెస్ పార్టీ నుంచి దూరం చేయడానికి అభియోగాలు చేస్తున్నారన్నారు. అతని తల్లి మాట్లాడుతూ.. అమ్మ తమ కుటుంబం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉండడం కాక సేవ చేసామన్నారు. తమ కుమారుడు రమేష్ ఎటువంటి ప్రతిఫలం లేకుండా కాంగ్రెస్ పార్టీకి సేవ చేశారన్నారు. ఎన్నికల్లో ఎంత అభ్యర్థికి అహర్నిశలు కానీ కొందరు వ్యక్తులు తన కుమారుడిని దోషిగా నిలబెట్టాలని ప్రచారం చేయడం బాధ కలిగిస్తుందన్నారు.తమ కుమారునికి ఎలాంటి హాని కలిగిన కలిగించిన వారిదే బాధ్యత అన్నారు.దయచేసి ఎమ్మెల్యే తన కుమారులను కాపాడాలని ఆమె తెలిపారు.

# తెలంగాణ జానపద వైభవానికి నిలువెత్తు ప్రతీక ఏడుపాయల వనదుర్గమ్మ జాతర

**సూర్యరేఖ ప్రత్యేక కథనం.**

**రామయంపేట డిసెంబర్16(సూర్యరేఖ)** తెలంగాణ జానపద సంస్కృతికి,గ్రామీణ ఆధ్యాత్మిక విశ్వాసాలకు అద్దం పట్టే మహోన్నత ఉత్సవం ఏడుపాయల వనదుర్గమ్మ జాతర.మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగసానిపల్లి గ్రామ సమీపంలో మంజీరానది ఒడ్డున అటవీ ప్రాంతంలో వెలసిన ఈ పవిత్ర క్షేత్రం మేడారం తర్వాత రాష్ట్రంలోనే అతిపెద్ద జాతరగా గుర్తింపు పొందింది. వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ వనదుర్గమ్మ ఆలయం భక్తుల విశ్వాసాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. ప్రతి ఏటా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించే ఈ జాతరకు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక,మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. అటవీ ప్రాంతమంతా భక్తజన సంద్రంగా మారి అమ్మవారి నామస్మరణతో మారుమోగుతుంది.

**ఏడుపాయలు నామ విశిష్టత,పురాణ ప్రాధాన్యం..**

ఈ క్షేత్రానికి 'ఏడుపాయలు'అనే పేరు రావడానికి విశేషమైన చారిత్రక పురాణ నేపథ్యం ఉంది. మంజీరానది ఈ ప్రాంతంలో ఏడు పాయలుగా చీలి ప్రవహించడమే ఈ పేరుకు కారణం.పురాణ కథనం ప్రకారం..మహాభారత కాలంలో అర్జునుడి మునిమనుమడు జనమేజయుడు తన తండ్రి పరీక్షిత్తు శాపానికి ప్రతీకారంగా ఇక్కడ సర్పయాగం నిర్వహించాడని విశ్వాసం.ఆ యజ్ఞ స్థలానికి గరుత్మంతుడు పాతాళ లోకం నుంచి భోగవతి నదిని (మంజీరా) తీసుకొచ్చాడని కథనం చెబుతుంది.నది ఏడు పాయలుగా విడిపోయి వాటిలో ఒక పాయ రాతి గుహలో వెలసిన దుర్గామాత పాదాలను తాకుతూ గోదావరిలో కలిసిందని భక్తుల నమ్మకం. ఏడుగురు ఋషులతో యజ్ఞం నిర్వహించడం, గంగాదేవి ఏడుపాయలుగా ప్రవహించడం వల్లనే అమ్మవారికి ఏడుపాయల దుర్గామాత అనే పేరు స్థిరపడింది.ఇక్కడ మంజీరా నదిని భక్తులు'గరుడ గంగ'గా కూడా పిలుస్తారు. భక్తుల విశ్వాసాన్ని గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ జాతరను అధికారిక రాష్ట్ర ఉత్సవంగా నిర్వహిస్తోంది..

**జాతర ఘట్టాలు మొక్కులు,ఆచారాలు**

ఏడుపాయల జాతరలో ప్రతి ఘట్టం ఒక ప్రత్యేక అనుభూతి..జాతరకు వచ్చిన భక్తులు ముందుగా గరుడ గంగలో పుణ్యస్నానాలు ఆచరించి, వనదుర్గమ్మ దర్శనానికి తరలివస్తారు.తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బోనాల సమర్పణ ఈ జాతరలో ప్రధాన ఆకర్షణ.మహిళలు బోనాలను శ్రద్ధాభక్తులతో మోసుకుంటూ,డప్పు వాయిద్యాల మోతల మధ్య ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి నివేదిస్తారు.సంతానం లేని దంపతులు సంతాన గుండంలో స్నానాలు చేసి,కొబ్బరికాయలు కట్టి మొక్కులు చెల్లించుకుంటారు.తలనీలాలు సమర్పించడం,చిన్నారుల కోసం తొట్టెలు కట్టడం వంటి సంప్రదాయ ఆచారాలు విస్తృతంగా కనిపిస్తాయి.జాతర చివరి రోజున జరిగే బ్రహ్మరథోత్సవం అత్యంత వైభవోపేతంగా సాగుతుంది.గోలి ప్రాంతం నుంచి రాజగోపురం వరకు సాగిన రథయాత్రలో లక్షలాది మంది భక్తులు తాళ్లతో రథాన్ని లాగుతూ తన్మయత్వం పొందుతారు.

**జానపద సంస్కృతికి జీవంత ప్రతిరూపం..**

ఏడుపాయల జాతర కేవలం మతపరమైన వేడుక మాత్రమే కాదు..ఇది తెలంగాణ జానపద సంస్కృతికి జీవంత ప్రతిరూపం.జాతర ప్రాంగణమంతా డప్పు వాయిద్యాల మోతలతో మారుమోగుతుంది. శివసత్తుల పూనకాలు పోతరాజుల ఉత్సాహభరిత నృత్యాలు భక్తులను మంత్రముగ్ధులను చేస్తాయి.శక్తి స్వరూపంలో శివసత్తులు అమ్మవారి సందేశాలను వెల్లడిస్తుండగా పోతరాజుల గంతులు,నృత్యాలు జాతర వాతావరణానికి మరింత ఉత్సాహాన్ని నింపుతాయి. ఒగ్గు కథలు,కోలాటాలు,బంజారా నృత్యాలు వంటి జానపద కళారూపాలు ఈ



ఉత్సవానికి అదనపు శోభను చేకూరుస్తాయి.

**అటవీ జాతర ప్రకృతితో మమేకమైన పండుగ..**

అటవీ ప్రాంతంలో జరిగే ఈ జాతర ప్రత్యేకతే వేరు. గ్రామీణ ప్రజలు తమ కుటుంబాలతో కలిసి అడవిలో బస చేస్తూ,వంటలు చేసుకుంటూ ప్రకృతితో మమేకమై పండుగను జరుపుకుంటారు. ఇది వారి సహజ జీవన విధానానికి, పర్యావరణంతో ఉన్న అనుబంధానికి నిదర్శనంగా నిలుస్తుంది.

**తెలంగాణ ఐక్యతకు ప్రతీక..**
**ఏడుపాయల వనదుర్గమ్మ జాతర..**

తెలంగాణ ప్రజల ఐక్యతకు,జానపద వారసత్వానికి, శక్తి ఆరాధన సంప్రదాయాలకు నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోంది.తరతరాలుగా కొనసాగుతున్న ఈ మహోత్సవం భవిష్యత్ తరాలకు కూడా ఒక అమూల్యమైన సాంస్కృతిక సంపదగా నిలవనుంది.

వ్యాసరచన:
వి.రాజేశ్వరి
తెలుగు అధ్యాపకురాలు
94911 24711.

# శంషాబాద్ విమానాశ్రయంలో 13 విమానాలు రద్దు

**ఢిల్లీలో అనుకూలించని వాతావరణం..**

**శంషాబాద్,డిసెంబర్16(సూర్యరేఖ)** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో మంగళవారం మొత్తం 13 విమానాలు రద్దయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీలో వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎయిర్‌లైన్స్ అధికారులు వెల్లడించారు. రద్దయిన విమానాల్లో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి ఢిల్లీకి వెళ్లాల్సినవి ఏడు,ఢిల్లీ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు రావాల్సినవి ఆరు ఉన్నాయి.ఢిల్లీకి వెళ్లాల్సిన ఏడు రద్దయిన విమానాల్లో ఐదు ఇండిగో విమానాలు కాగా..రెండు ఎయిర్ ఇండియా విమానాలు.ఢిల్లీ నుంచి శంషాబాద్‌కు రావాల్సిన ఆరు రద్దయిన విమానాల్లో ఐదు ఇండిగో విమానాలు,ఒక ఎయిర్ ఇండియా విమానం ఉన్నాయి.కాగా విమానాల రద్దుతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.ప్రత్యామ్నాయ ఏర్పాట్లు




చేయాలని ఎయిర్‌లైన్స్ సిబ్బందిని కోరుతున్నారు.

## ప్రధాని మోదీతో భేటీ విషయాలను లీక్ చేసిందెవరు

-మొదటిపేజీ తరువాయి

ఎవరో కావాలనే ఈ విషయాలను లీకు చేశారని ఫైర్ అయ్యారు. ఈ సమావేశంలో ప్రస్తావించిన అంశాలను బయటకు చెప్పొద్దని మోదీ చెప్పారని గుర్తుచేశారు కిషన్‌రెడ్డి. కానీ మీటింగ్‌లో జరిగిన విషయాలను బయటకు ఎవరు ఎందుకు చెప్పారని మండిపడ్డారు. వారెవరో చెబితే వారిపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాని మోదీ మీటింగ్‌లో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని మాత్రమే చెప్పారని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీని మరింతగా బలోపేతం చేయాలని మోదీ కోరారని అన్నారు. దక్షిణాది నుంచి ఇప్పటివరకు ఇద్దరు ఉపరాష్ట్రపతులు అయ్యారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు.

**రాహుల్‌గాంధీపై కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్..**

ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రధాని మోదీపై రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు సరికాదని అన్నారు. ఆయన అనైతికంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ స్థాయిని తగ్గించేలా రాహుల్ వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. రాహుల్‌గాంధీ విపక్ష నేతగా ఉండటం దురదృష్టకరమని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## మా ఆదివాసీ దేవుళ్ల జోలికొస్తే ఊరుకునేది లేదు

-మొదటిపేజీ తరువాయి

తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. ఇలాంటి వాటిని తాము సహించేది లేదని స్పష్టం చేశారు. ఇళ్ల విషయంలో బీఆర్ఎస్ నాయకులు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో రెండు విడతల్లో ఇప్పటి వరకు 8,566 పంచాయతీల్లో ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయని అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటిందని ఆమె అన్నారు. గ్రామాలకు పూర్తిస్థాయి నిధులు అందాలనే ఉద్దేశంతో ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. బీసీ కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వంపై పోరాటం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి పది ఇళ్లయినా ఇవ్వలేదని బీఆర్ఎస్ పార్టీని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాదిన్నర కాలంలో కొన్ని వేల ఇళ్లను ఇచ్చిందని అన్నారు. మహిళలకు చీరలు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, పేద పిల్లలకు గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాలు వస్తే కొందరికి కళ్లమంటగా మారిందని విమర్శించారు. కొంతమంది నీచమైన రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పంచాయతీ పోరులో కోవర్టుల గుబులు

-మొదటిపేజీ తరువాయి

చెందుతున్నారు. ఈ ప్రాంతాల్లో ఇదీ పరిస్థితి : ప్రస్తుత పంచాయతీ ఎన్నికల్లో గడిచిన రెండు దశల్లో పలు పంచాయతీల్లో జరిగిన తీరును గమనిస్తే కోవర్టుల ప్రభావం స్పష్టమవుతోంది. చందుర్తి గ్రామ పంచాయతీకి రెండో విడతలో ఎన్నికలు జరిగాయి. సర్పంచి పదవికి ఇద్దరు బీజేపీ మద్దతుదారులు పోటీపడ్డారు. పార్టీ ఒక్కరికే మద్దతు ప్రకటించడంతో రెండో వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ బలపర్చింది. చివరికి ఇద్దరిలో కాంగ్రెస్ మద్దతుదారుడే విజయం పొందారు. రుద్రంగిలో ప్రస్తుత పంచాయతీ పోరులో బీఆర్?ఎస్ మద్దతున్న ఇద్దరు మాజీ ఎంపీటీసీలు సర్పంచి పదవి కోసం బరిలో నిలిచారు. మాజీ ఎంపీపీ అభ్యర్థికి పార్టీ మద్దతు తెలపడంతో, ప్రత్యర్థిని కాంగ్రెస్ బలపర్చింది. ఫలితాల్లో బీఆర్?ఎస్ మద్దతుదారు ఓటమి చెందారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మూడో విడతలో ఎన్నికలు జరగనున్నాయి. ఇక్కడ ఏకంగా పదిమంది పోటీలో పాల్గొంటున్నారు. అందులో కాంగ్రెస్? నుంచి ఇద్దరు, బీఆర్ఎస్ మరో ఇద్దరు రెబల్స్ బరిలో నిలిచారు. మరి ఇక్కడి ఫలితాలు ఎలా ఉంటాయోనన్న ఆసక్తి రేపుతోంది. ఫిరాయింపులు జరిగిన చోటే : సమాచారాన్ని చేరవేసే కోవర్టులు ఎవరని తెలయనప్పటికీ కొందరిపై అనుమానించాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్?లో పంచాయతీలో రిజర్వేషన్? ప్రకటించిన తర్వాత, కొన్ని ప్రాంతాల్లో ఎన్నికల ఉత్తర్వులు వెల్లువడిన తర్వాత రెండు ప్రధాన పార్టీలైన బీఆర్?ఎస్, కాంగ్రెస్?లోనే పార్టీ ఫిరాయింపులు అధికంగా సాగాయి. ముఖ్యంగా మండల కేంద్రాలు, మేజర్? గ్రామపంచాయతీల్లో ఎక్కువగా జరిగాయి. ఇలాంటి చోట్ల ఆయా పార్టీల నుంచి సర్పంచి అభ్యర్థులుగా ఒకరికి మించి ఎక్కువమంది నామినేషన్లు దాఖలు చేశారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల రెబల్స్ మధ్య గట్టిపోటీ ఉన్న పంచాయతీల్లో, అక్కడ పోటీ చేస్తున్న ఇతర అభ్యర్థులు ఎవరు ఎవరికి మద్దతు తెలుపుతున్నారో అర్థంకాక గందరగోళానికి గురవుతున్నారు. ప్రత్యర్థులకు ఒక పార్టీ నుంచి మరో పార్టీ గూటికి చేరిన వారు సమాచారమిస్తున్నారా? తమ వర్గంలో ఉన్నవారే ఇస్తున్నారా? అనుకుంటూ అభ్యర్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

మరోవైపు మూడో విడత పంచాయతీ పోరుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే ఎన్నికల సిబ్బంది ఆయా కేంద్రాల నుంచి పోలింగ్ సామాగ్రితో ఓటింగ్ జరిగే గ్రామాలకు బయలుదేరారు. రేపు ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం అవుతుంది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఒంటిగంట వరకు లైన్?లో ఉన్న వారికి కూడా ఓటు వేసే అవకాశం కల్పిస్తారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభిస్తారు. అన్ని వార్డుల ఫలితాలు, సర్పంచ్ ఫలితాలను కౌంటింగ్ పూర్తి కాగానే ప్రకటిస్తారు. వీలైతే ఉప సర్పంచ్ ఎన్నిక కూడా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

## 9 కేంద్రీయ, 16 నవోదయ విద్యాలయాలను మంజూరు చేయండి

-మొదటిపేజీ తరువాయి

రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. ఈ స్కూల్స్‌తో ప్రత్యక్షంగా, పరోక్షంగా 4 లక్షల మంది విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని నిర్మలా సీతారామన్‌కు రేవంత్ తెలిపారు. ఈ స్కూల్స్ నిర్మాణం, ఇతర విద్యా సంస్థల ఏర్పాటుకు 30 వేల కోట్ల రూపాయల వ్యయమవుతుందని వివరించారు. ఈ స్కూల్స్ కోసం తీసుకునే రుణాలను ఎస్ఆర్బీఎం నుంచి మినహాయించాలని కేంద్ర ఆర్థికమంత్రిని కోరారు.



**సానకూలంగా స్పందించిన ధర్మేంద్ర ప్రదాన్**

తర్వాత కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసిన రేవంత్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. హైదరాబాద్‌కు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ మంజూరు చేయాలని కోరారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన 200 ఎకరాల భూమిని ఇప్పటికే గుర్తించినట్లు కేంద్ర మంత్రికి తెలిపారు. వెంటనే తరగతులు ప్రారంభించడానికి ట్రాన్సిట్ క్యాంపస్ కూడా సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి కేంద్రమంత్రికి వివరించారు. ఐఐఎం ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేస్తే అవసరమైన వసతులు కల్పిస్తామని తెలిపారు.

తెలంగాణలో పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా 9 కేంద్రీయ విద్యాలయాలు, 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఆయా కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు అవసరమైన స్థలం, ఇతర వసతులు కల్పించడానికి సిద్ధంగా ఉన్నట్టు వివరించారు. సానకూలంగా స్పందించిన ధర్మేంద్ర ప్రదాన్ యంగ్ ఇండియా స్కూల్స్ ప్రాజెక్టు డీపీఆర్ పంపాలని రేవంత్‌కు చెప్పారు. డీపీఆర్?ను పరిశీలించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని ప్రదాన్ చెప్పినట్టు ఆయనతో భేటీ తర్వాత ముఖ్యమంత్రి వివరించారు.

**సీఎం దూరదృష్టిని అభినందిచిన సోనియా గాంధీ**

కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీని రేవంత్ రెడ్డి కలిశారు. పార్లమెంటుకు వచ్చే ముందు సోనియాతో భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను సోనియాకు అందించిన సీఎం రెండేళ్లుగా అమలవుతున్న పథకాలు, పనులను వివరించారు. సీఎం దూరదృష్టిని సోనియా అభినందించారని సీఎంవో తెలిపింది.

# మైలార్ దేవ్ పల్లి డివిజన్ ప్రజల అభిప్రాయాలను లెక్క చేయని స్థానిక కార్పొరేటర్

## ప్రజల సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యం..

## జీహెచ్ఎంసీ కౌన్సిల్ లో స్థానిక కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి తీరుపై మండిపడ్డ

## మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్





**రాజేంద్రనగర్,డిసెంబర్16(సూర్యరేఖ) :** మైలార్ దేవ్ పల్లి డివిజన్ ప్రజల అభిప్రాయాలను జీహెచ్ఎంసీ కౌన్సిల్ లో స్థానిక కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పరిగణనలోకి తీసుకోకపోవడం బాధకరమని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.స్థానిక కార్పొరేటర్ ప్రజల అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకోలేదని ఎస్.వెంకటేష్ దుయ్యబట్టారు. గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ మీటింగ్ లో మైలార్ దేవ్ పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడిన తీరును తప్పుపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అంతా బాగానే ఉంది కానీ కనీసం ఓట్లు వేసిన మోహన్ రెడ్డినగర్ ప్రజలను మోసం చేశారన్నారు.కనీసం పక్క డివిజన్ గురించి రాజేంద్రనగర్ లోని మిగతా డివిజన్ల గురించి మాట్లాడే ముందు కార్పొరేటర్ కు ఓటు వేసిన మైలార్ దేవ్ పల్లి డివిజన్లో ఉన్న మోహన్ రెడ్డినగర్ గురించి పట్టించుకోలేదన్నారు.వారికి మౌలిక సదుపాయాలు కల్పించడంలో తోకల శ్రీనివాస్ రెడ్డి విఫలమయ్యారన్నారు.మోహన్ రెడ్డినగర్ గురించి కనీసం ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నిస్తున్నా ఒకపక్క శివరాంపల్లి రైల్వే గేట్ వద్ద రోడ్డుకు అడ్డంగా గోడ కట్టి ఇప్పటికే మోహన్ రెడ్డినగర్ ప్రజలు ఇబ్బంది పడుతున్న ఆ గోడను తొలగించి వారికి రహదారి సునయాసంగా చేద్దామన్న కనీస ఆలోచన లేదన్నారు.ఇప్పుడు మోహన్ రెడ్డినగర్ ను కాస్త శాస్త్రీపురం డివిజన్లో కలిపి వారికి తీరని అన్యాయం జరిగిందన్నారు. మోహన్ రెడ్డినగర్ గురించి కౌన్సిల్ మీటింగ్లో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడి ఉంటే బాగుండేదన్నారు. మరి ఇక్కడి మోహన్ రెడ్డి నగర్ ప్రజలు ఓట్లు వేయలేదా అని ప్రశ్నించారు. మోహన్ రెడ్డినగర్ ను తీసుకుపోయి శాస్త్రీపురంలో కలిపింది వారికి తెలియదా కనీసం గొంతు ఎత్తి మాట్లాడకపోవడం చాలా విచారకరమన్నారు.

# రామాయంపేట అయ్యప్ప ఆలయ.. ప్రథమ పుష్కర ఉత్సవాలకు రావాలి







**మాజీ ఎమ్మెల్యేలకు ఆహ్వానం.**

**రామాయంపేట,డిసెంబర్16(సూర్యరేఖ)**

రామాయంపేటలో ఈ నెల21నుంచి ప్రారంభం కానున్న అయ్యప్ప ఆలయ ప్రథమ పుష్కర ఉత్సవాలకు రావాలని మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు,పద్మ దేవేందర్ రెడ్డి,లకు గురు స్వాముల మంగళవారం ఆహ్వాన పత్రికలు ఇచ్చారు. గురుస్వామి మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్,నగేష్ స్వామి నేతృత్వంలో కొంపెల్లిలోని ఆయన స్వగృహానికి వెళ్లి ఆహ్వానించడం జరిగింది.దీనిలో అయ్యప్ప స్వాములు దోమకొండ శ్రీనివాస్,మంగలి బాలు ఎనిశెట్టి శ్రీకాంత్,లు ఉన్నారు.అలాగే మాజీ బీఆర్ఎస్ మెదక్ ఇన్చార్జి కంటారెడ్డి తిరుపతిరెడ్డి లకు ఆహ్వాన పత్రికలు ఇచ్చారు.

# అసమాన సేవాతత్పరుడు జనరల్ తిమ్మప్ప

జనరల్ కోదండర సుబ్బయ్య తిమ్మయ్య భారత సైన్యంలో ఒక విశిష్ట సైనికుడు. అయన 1957 నుండి 1961 వరకు భారత చైనా దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న సమయం లో భారత సైన్యంలో ఛీఫ్ ఇన్ ఆర్మీ స్టాఫ్‌గా కీలకమైన సేవలను అందించారు. రెండవ ప్రపంచ యుద్ధం పదాతి దళానికి నాయకత్వం వహించిన ఏకైక భారతీయుడు. ఆయన భారత సైన్యం అందించిన విశిష్ట అధికారిగా గుర్తింపు పొందారు. కొరియా యుద్ధం తరువాత, యుద్ధ ఖైదీలను వారి వారి దేశాలకు తిరిగి పంపే పనిలో ఐక్యరాజ్య సమితి విభాగానికి నాయకత్వం వహిం చారు. ఆర్మీ నుండి పదవీ విరమణ చేసిన తరువాత 1964 జూలై నుండి డిసెంబరు 1965 వరకు సైప్రస్ దేశంలో ఐక్యరాజ్య సమితి శాంతి సంరక్షక దళానికి కమాండ ర్‌గా నియమించబడ్డారు. సైప్రస్ లో 17 డిసెంబరు 1965లో మరణించారు. ఆయన కర్ణాటక రాష్ట్రం కొడగు జిల్లా (పూర్వపు పేరు కూర్గ్) మద్దికెరి గ్రామంలో 1906, మార్చి 30వ తేదీన తిమ్మయ్య సీతమ్మ దంపతులకు జన్మించారు. తల్లి సీతమ్మ విద్యావంతురాలు, సంఘ సేవకురాలు. ఆమెకు బ్రిటిష్ ప్రభు త్వం కైసర్ - ఎ- హింద్ బిరుదును ప్రదానం చేసింది. ఆయ న అన్న పొన్నప్ప, తాను, తమ తమ్ముడు సోమయ్య ముగ్గురూ భారత సైన్యం లో అధికారులుగా పనిచేశారు. మెరుగైన విద్య అభ్యసించాలనే ఉద్దేశంతో తన 8వ యేటనే తమిళ నాడు రాష్ట్రం కూనూరులోని సెయింట్ జోసెఫ్ కాలేజీలో చేరారు. ఆ తర్వాత బెంగళూరు లోని బిషప్ కాటన్ బాయ్స్ స్కూలులో చదివారు. ప్రాథమిక విద్య ముగిసి న తరువాత డెహ్రాడూన్ లోని ప్రిన్స్ ఆఫ్ వేల్స్ రాయల్ ఇండియన్ మిలటరీ కాలేజీలో చేరారు. అక్కడి నుండి పట్టా పొందిన తరువాత ఆయన ఇంగ్లాండు లోని రాయల్ మిలటరీ కాలేజీకి తర్వాత శిక్షణ కోసం ఎంపిక చేయబడ్డారు. మిలటరీ శిక్షణ తరువాత 1926 ఫిబ్రవరి 4న అయనను బ్రిటిష్ ఇండియన్ ఆర్మీలో సెకండ్ లెఫ్టినెంట్‌గా నియమించారు. ఆ బ్యాచ్‌లో నియమింప బడిన వారిలో ఆయన తరువాత ఛీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా పనిచేసిన ప్రాణ్ నాథ్ థాపర్ ఉన్నారు. తిమ్మయ్య 19వ హైదరాబాద్ రెజిమెంట్‌కు చెందిన 4వ బెటాలియన్‌లో 1927 మే 28 న నియమించబడ్డారు. 1928 మే 4 న ఇతడు లెఫ్టినెంట్‌గా పదోన్నతి పొందారు. 1930లో రెజిమెంటల్ సహాయాధికారిగా నియమించిన తరువాత తన నైపుణ్యంతో నార్త్ వెస్ట్ ఫ్రంటియర్ (నేటి పాకిస్తాన్) లోని పఠాన్ ఆదివాసీ తిరుగుబాటు దారులను అణచగలిగారు. 1935 ఫిబ్రవరి 4న ఇతడు కెప్టెన్‌గా పదోన్నతి పొందారు. 1936 ఏప్రిల్‌లో ఇతడు మద్రాసులోని యూనివర్సిటీ ట్రైనింగ్ కార్ప్స్‌కు సహాయాధికారిగా బదిలీ కాబడ్డారు. తరువాత ఆయనను సింగపూర్ బెటాలియన్‌కు బదిలీ చేశారు. 1941లో ఆయనను ఆగ్రాలోని హైదరాబాద్ రెజిమెంటల్ సెంటర్‌లో సెకండ్ - ఇన్ - కామాండ్‌గా నియమించారు. తరువాత ఇతనిని క్వెట్టాలోని స్టాఫ్ కాలేజీలో శిక్షణ కోసం పంపారు. అక్కడ అయన, అయన భార్య 1935 క్వెట్టా భూకంప బాధితులకు ఎనలేని సేవలను అందించారు. 1943లో ఆయనను మేజర్ పదవి లభించింది. ఇతడు 25వ పదాతి దళానికి గ్రేడ్2 స్టాఫ్ ఆఫీసర్‌గా నియమితుడైనారు. సైన్యంలో ఆ పదవిని వరించిన తొలి భారతీ యుడు తిమ్మయ్య. పదాతి దళం అడవులలో యుద్ధ శిక్షణను పొంది రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్ సేనలను బర్మాలో ఎదుర్కొంది. 1944లో అయన లెఫ్టినెంట్ కల్నల్‌గా పదోన్నతి పొంది బర్మాలో 8వ, 19వ హైదరాబాద్ రెజిమెంట్ లకు కమాండింగ్ ఆఫీసర్‌గా పనిచేశారు. 1945లో ఇతడు బ్రిగేడియర్ ర్యాంకుకు ఎదిగారు. యుద్దంలో అయన సేవలకు గుర్తింపుగా డిస్టింగ్విష్డ్ సర్వీస్ ఆర్డర్ ను ప్రకటించారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆయనను స్వదేశానికి వెనుకకు రప్పించారు. 1947లో భారతదేశానికి తిరిగి వచ్చిన తరువాత పాకిస్తాన్ విభజన సందర్భంగా భారత్ పాకిస్తాన్‌ల మధ్య ఆయుధాలు, పనిముట్లు, సైన్యం పంపకాల కమిటీలో ఆయనను సభ్యుడిగా నియమించారు. దాని తరువాత సెప్టెంబర్ 1947లో మేజర్ జనరల్‌గా పదోన్నతి కల్పించి 4వ పదాతి దళానికి కమాండ్‌గా నియమించారు. 1948లో కాశ్మీర్‌లో జరిగిన భారత్-పాక్ యుద్ధంలో ఇతడు క్రియాశీలక పాత్రను నిర్వహించారు. 19వ పదాతి దళానికి కమాండర్‌గా వ్యవహరిస్తూ కాశ్మీర్ లోయ నుండి పాకిస్తాన్ సేనను తరిమికొట్టారు. షేక్ అబ్దుల్లా, బక్షి గులాం మొహ మ్మద్, జవహర్‌లాల్ నెహ్రూలతో సత్సంబంధాలను ఏర్పరచుకున్నారు.డెహ్రాడూన్ లోని ప్రతిష్టాత్మక ఇండియన్ మిలటరీ అకాడమీకి కమాండెంట్‌గా వ్యవహరించారు. ఆయనకు గల అపార అనుభ వాన్ని పరిగణనలో తీసుకుని ఐకరాజ్య సమితి... తటస్థ దేశాల రిపాట్రియేషన్ కమీషన్‌కు ముఖ్యునిగా నియమించి కొరియాకు పంపింది. ఇది చాలా సున్నితమైన, అసాధారణమైన పని కావడంతో చాకచక్యంతో నెరవేర్చ గలిగారు. ఆయన స్వదేశానికి తిరిగి వచ్చి లెఫ్టినెంట్ జనరల్ హోదాలో జనరల్ ఆఫీసర్ కమాండింగ్, సదరన్




కమాండ్‌గా 1953లో నియమితుడైనారు. 1954లో ఇతనికి భారత ప్రభుత్వం పద్మ భూషణ్ అవార్డును ఇచ్చి సత్కరించింది. ఆయన 1957, మే 7న 6వ ఛీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా బాధ్యతలను చేపట్టారు. 1959లో అప్పటి కేంద్ర రక్షణ మంత్రి వి. కె. కృష్ణ మేనన్ తో ఏర్పడిన విభేదాల కారణంగా పదవికి రాజీనామా చేశారు. కానీ ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ అయన రాజీనామాను తిరస్కరించడంతో పదవిలో కొనసాగారు. 35 ఏళ్ల మిలటరీ సర్వీసు పూర్తి చేసుకుని 1961 మే 7న పదవీ విరమణ చేశారు. భారత సైన్యం నుండి పదవీ విరమణ తరువాత ఐక్యరాజ్య సమితి ఆయన సేవలను మరోసారి ఉపయోగించ తలపెట్టి, సైప్రస్‌లో ఐక్యరాజ్య సమితి సేనలకు కమాండర్‌గా జూలై 1964లో నియమించింది.ఆ పదవిలో ఉన్న సమయంలోనే 1965, డిసెంబరు 17న మరణించారు. ఆయన పార్థివ దేహాన్ని అంత్యక్రియల కోసం బెంగళూరుకు తరలించారు. అయన స్మృత్యర్థం బెంగళూరు, పూనే, సైప్రస్‌లోని లార్నకా నగరాలలో కొన్ని వీధులకు జనరల్ తిమ్మయ్య రోడ్ అని నామకరణం చేశారు. 1966లో రిపబ్లిక్ ఆఫ్ సైప్రస్ ఇతని స్మారక తపాలా బిళ్ళను విడుదల చేసి గౌరవించింది.

# సంపాదకీయం

## ఇండిగో అలసత్వం ప్రభుత్వం మౌనం

ఇటీవల భారతదేశ ప్రధాన రవాణా వ్యవస్థని ఒక్కసారిగా మోకాళ్లపై కూర్చోబెట్టింది ఇండిగో విమానయాన యాజమాన్యం. వందలకొద్ది విమానాలను రద్దు చేస్తున్నామనే ఇండిగో తీసుకున్న నిర్ణయంపై ప్రభుత్వానికి ముందస్తు సమాచారం ఉందో లేదో ఇప్పటికీ స్పష్టం చేయలేదు. ప్రభుత్వం కూడా దాదాపు ప్రయాణికుల మాదిరిగానే అంతా స్తంభించిపోయిన తర్వాత తెలుసుకొన్నట్టుగానే విధితమవుతోంది. అత్యంత ప్రాధాన్యత కలిగిన వాయు రవాణాకి ఇంతటి అనిశ్చితి ఉండగలదా? ఉండే అవకాశం ఉందని ప్రభుత్వానికి తెలీదా? మరి ఇలాంటి పరిస్థితి ఏర్పడితే ఎంత త్వరితగతిన చర్యలు చేపట్టాలో ప్రభుత్వం దగ్గర విధివిధానాలు లేవా? చేజారిపోయిన పరిస్థితి చూస్తే వాళ్లకి కూడా పరిష్కార మార్గాలకు సంబంధించిన సూచనప్రాయ అధికారాలు కూడా లేవనిపిస్తోంది. ఇండిగో ప్రకటించిన ఈ నిర్ణయం వల్ల సూర్యగ్రహణంలా ఒక్కసారిగా చీకటి కమ్ముకుంది. ఇదేనా వికసిత్ భారత్ అంటే? ప్రభుత్వ రంగంలో అయితే ఇలా జరిగేదా? ఒక్కసారిగా ముందస్తు సమాచారం లేకుండా రవాణా వ్యవస్థ మొత్తం స్తంభించిపోయే అవకాశం ఉండేదా? ఏ రంగమైనా పర్యవసానాలు ఆలోచించకుండా కొత్త నిబంధనలను అకస్మాత్తుగా ప్రభుత్వ రంగంలోని అధికారులు అమలు పరచడానికి అవకాశం ఉందా? ప్రతి రంగమూ, ప్రతి అంశము ప్రభుత్వ రంగంలో కొనసాగించడం అసాధ్యమే. దేశం మిశ్రమ ఆర్థిక వ్యవస్థ విధానాన్ని పాటిస్తున్నది. ప్రయివేటు ప్రభుత్వ రంగాల సమ్మిళిత కొనసాగింపు మంచిదే. కానీ ప్రధాన రంగాలైన రవాణా, ఆర్థిక, కమ్యూనికేషన్, ఇంధన వంటి రంగాలు పూర్తిగా ప్రభుత్వ కనుసన్నల్లో జరగకపోతే ఆపత్కాల పరిస్థితుల్లో పరిస్థితులు ప్రజా సంక్షేమం కోసం అందుబాటులో ఉంటాయా? ప్రభుత్వ రంగం అంటేనే ఒక బూచిలాగా ప్రచారం చేసి, ప్రయివేటు రంగానికి వత్తాసు పాడి, పోటీతత్వంలోనే ప్రోగ్రెస్ ఉందని నమ్మబలికి, ప్రయివేటు ఆధిపత్యాన్ని పెంచి పోషిస్తే ఇలాంటి ఫలితాలు వస్తాయని, ఎప్పుడూ ప్రజాపక్షం వహించే వామపక్షాలు ఊరికనే చెబుతున్నాయా! ఒక్కసారిగా విమాన ప్రయాణం రంగం స్తంభించడంతో మళ్లీ ప్రభుత్వ రంగాల ప్రాధాన్యతను కొందరు రాజకీయ నాయకులు కూడా ప్రస్తుతిస్తుండడం వారి అవకాశవాద ప్రస్తావన తప్ప ప్రభుత్వ రంగాల ప్రాధాన్యతపై వారికున్న చిత్తశుద్ధి ఏమీ కాదు! కేంద్ర ప్రభుత్వం తాము విధించిన విధి విధానాలలో వెనక్కి తగ్గి పూర్వ పరిస్థితులు నెలకొనే విధంగా చర్యలు చేపట్టాలని ఇండిగో యాజమాన్యాన్ని ఆదేశించింది. ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతాయి. సాధారణ పరిస్థితులు కొంత ఆలస్యంగానైనా నెలకొనవచ్చు. కానీ స్తంభించిన ఈ కాలంలో జరిగిన వేల కోట్ల రూపాయల నష్టానికి, విలువైన ప్రాణనష్టానికి, ఇతరత్రా పడిపోయిన లావాదేవీలకు బాధ్యులు ఎవరు? కనీసం పోటీతత్వం ఉన్నప్పటికీ ఎయిర్ ఇండియా ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని గగ్గోలు పెడితే దానిని టాటా గ్రూప్‌కు అప్పగించడమే ఎయిర్ ఇండియాకు స్వాతంత్రం వచ్చినంత గొప్పగా చెప్పుకొని ఈ ఇండిగో వ్యవహారంలో బయటపడిన మరో అంశం. పైలెట్లను పరిమితికి మించి వినియోగించడం. ఇది వ్యక్తిగత దోపిడీయే కాకుండా ప్రమాదాలకు పునాది పడే అంశం. అంతర్జాతీయ సంస్థలతో పోలిస్తే భారత దేశంలో పైలెట్లకు పనిభారం ఎక్కువట. దాన్ని నియంత్రించడానికే నియమ నిబంధనలు రూపొందించారు. కానీ అమలుపరిచేటప్పుడు చాలినంత కొత్త పైలెట్లను నియమించుకుని ఉంటే బాగుండేది. అలా చేయకపోవడం వల్లనే ఈ నష్టం జరిగింది. ఈ సందర్భంగా ఇతర ఏయే రంగాల్లో అలాంటి మితిమీరిన వినియోగం జరుగుతుందో తప్పకుండా దృష్టి పెట్టాల్సిందే. దేశంలో అలా జరిగే ప్రధాన రంగం సాఫ్ట్‌వేర్‌రంగం. పరిమితికి మించి శ్రమదోపిడీ జరుగుతున్నది. బయటపడని లైంగికదాడులు ,అఘాయిత్యాలు, అమానుష ఎత్తులు ఎన్నో ఉన్నవి. విమాన ప్రయాణికులు కోట్ల రూపాయలకు పడగలెత్తినవారు కాబట్టి వారి శ్రేయస్సు కోసం ప్రభుత్వ పెద్దలు మేల్కొని ఉంటారు. కానీ సాఫ్ట్‌వేర్ రంగం, రోడ్డు రవాణా రంగాలు, అసంఘటిత రంగాలలో అలాంటి దోపిడీలు లెక్కకు మించి జరుగుతున్నాయి. ప్రయివేటు వాహనాలన్నీ సింగల్ డ్రైవర్‌తో 24 నడుస్తుంటాయి. వీటన్నిటిని కూడా నియంత్రించడానికి యంత్రాంగాన్ని ఏర్పాటు చేయకుండా నూతనంగా అమల్లోకి తెచ్చిన లేబర్ కోడ్‌లలో యాజమాన్యానికి పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. శ్రామికులు కూడా "ఇష్టమైతేనే పోవచ్చు" అనే నిబంధన పెట్టి, దానినే రక్షణ కవచంగా భావించాలని సూచిస్తున్నారు. పైలట్ల విషయంలో పనిగంటల గురించిన ఖచ్చితత్వాన్ని మిగతా చోట్ల ఎందుకు పాటించడం లేదు? ఈ వివక్షలో ఎంతమంది మానప్రాణాలను కోల్పోతున్నారో ఊహించడం కష్టమేమీ కాదు. అందుచేత ఈ సందర్భంగా పని గంటలు, పని పరిస్థితులు, పనిచేసే వేళలు, పనికి తగిన ప్రతిఫలాలు, వాటిని పర్యవేక్షించే యంత్రాంగం పరిరక్షించడానికి శ్రామికులకు పటిష్టమైన సంఘాలు ఉండేలా చట్టాలను రూపొందించడం వంటివన్నీ కూడా ప్రధాన చర్చలో భాగం కావాలి. అలాంటి ప్రయత్నాలే "సబ్‌కాసాత్ సబ్‌కావికాస్" అనే నినాదానికి నిజమైన అర్థాన్నిస్తాయి.

# నేటి నుండి నెల రోజులపాటు జియాగూడ శ్రీరంగనాథస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు





**ఈ నెల 30న తెల్లవారుజామునే ఉత్తర ద్వారం నుండి భగవద్దర్శనం..**

**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్16(సూర్యరేఖ)** జియాగూడలోని శ్రీరంగనాథస్వామి దేవాలయంలో నెల రోజుల పాటు జరిగే ధనుర్మాస ఉత్సవాలు ఈ నెల 30వ తేదీన మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభమవుతాయని ఆలయ ఫౌండర్ ట్రస్ట్ శృంగారం తిరువేంగళ చార్యులు ఎస్టీ చారి అర్చకులు శృంగారం శ్రీనివాస రంగనాథచార్యు,లు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శ్రీరంగనాథ స్వామి వైకుంఠ ఏకాదశి పండుగను పురస్కరించుకొని ఈ నెల30వ తేదీన తెల్లవారు జామున రెండు గంటలకు మూలవిరాట్ అభిషేకంతో పాటు వస్త్రాలంకరణ,తోమల సేవ తిరుప్పావై సేవాకాలం జరుగుతుందని తెలిపారు. అనంతరం బాలభోగ నివేదనం,మంగళ శాసనం ప్రాతఃకాలం ఉదయం ఐదు గంటలకు వైకుంఠ ద్వార దర్శనం,భక్తులకు గరుడవాహన సేవ దర్శనం ఉంటుందని,ఈ ఉత్సవాలు వచ్చే నెల సంక్రాంతి పండుగ పురస్కరించుకొని జనవరి 14వ తేదీన ఉదయం శ్రీగోదాదేవి శ్రీరంగనాథస్వామి వార్ల అభిషేకంతో పాటు రాత్రి శ్రీగోదారంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం జరుగుతుందని వారు తెలిపారు.కళ్యాణ మహోత్సవం అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ ఉంటుందని తెలిపారు.వచ్చేనెల 14న శ్రీరంగనాథ స్వామికి ప్రత్యేక పూజలు,వచ్చే నెల16వ తేదీ వరకు ఈధనుర్మాస ఉత్సవాలు కొనసాగుతాయని వారు వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో ఈఉత్సవాల కొనసాగుతాయని తెలిపారు.వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని ఈనెల 30వ తేదీన సుమారు లక్ష మంది పైనే భక్తులు శ్రీవైకుంఠ నాధుని దర్శించుకుంటారని తెలిపారు. 30 రోజుల పాటు ఉదయం 5 గం.నుంచి రాత్రి 7గం.వరకు స్వామివారికి ప్రత్యేక పూజలు కొనసాగుతాయని, అందుకోసం ఏర్పాట్లు ఇప్పటి నుంచి కొనసాగుతున్నాయని ఆలయ ఫౌండర్ ట్రస్ట్ శృంగారం తిరువేంగళ చార్యులు ఎస్టీ చారి,అర్చకులు శృంగారం శ్రీనివాస రంగనాథ చార్యులు తెలిపారు.

## హత్య కేసును చేదించి టోలిచౌకి పోలీసులు..




**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్16(సూర్యరేఖ)** హత్య కేసును చేదించి టోలిచౌకి పీఎస్ పోలీసులు టోలిచౌకి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎల్. రమేష్ నాయక్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.కేసు పూర్వాపరాలు వారిస్తూ..షేక్ బిలాల్ భార్య గురించి పారామౌంట్ కాలనీ నుండి ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులతో ఆటో రిక్షాలో వెళ్లిందని పుకార్లు వ్యాపింపజేశాడని ఆరోపనతో తేదీ 14న సుమారు 21:20 గంటలకు,షేక్ బిలాల్ తన కుటుంబ సభ్యులతో కలిసి మహమ్మద్ అద్నాన్ ఇంటికి చేరుకున్నారు. దీంతో షేక్ బిలాల్ ఫిర్యాది మరియు అతని కుటుంబ సభ్యులతో వాగ్వాదానికి దిగాడు. మహమ్మద్ అద్నాన్ ఇంట్లో లేకపోవడంతో అతని గురించి విచారించి,మహమ్మద్ అద్నాన్ కుటుంబ సభ్యులతో వాదించారు.షేక్ బిలాల్ అతని బావమరిది మహ్మద్ నవీద్,అతని భార్య సనా బేగం,అతని కజిన్ సోదరి రూహి బేగం మార్వా డెంటల్ హాస్పిటల్ వద్ద ఉన్న ఆటో స్టాండ్కు వెళ్లి మహమ్మద్ అద్నాన్ గురించి విచారించారు.వారి ఉద్దేశాన్ని అనుమానించిన మహమ్మద్ ఇర్ఫాన్ తన ఇద్దరు స్నేహితులతో కలిసి వారిని వెంబడించగా అక్కడ షేక్ బిలాల్ మరియు అతని కుటుంబ సభ్యులు మహమ్మద్ ఇర్ఫాన్తో వాగ్వాదానికి దిగి వెంటనే షేక్ బిలాల్ కత్తితో మహమ్మద్ ఇర్ఫాన్ ఛాతీపై దాడి చేశాడన్నారు.వెంటనే ఇర్ఫాన్ స్నేహితులు అతన్ని ఆలివ్ ఆసుపత్రికి తరలించగా డ్యూటీ డాక్టర్ అతన్ని పరీక్షించి,అప్పటికే మరణించినట్లు ప్రకటించారని ఈ విషయాల ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఏ 2మహమ్మద్ నవీద్ పరారీలో ఉన్నట్టు తెలిపారు.వారి వద్ద నుండి రక్తపు మరకలతో ఉన్న ఒక కత్తి మరియు నిందితుల బట్టలు స్వాధీనం చేసుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో టోలిచౌకి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎల్.రమేష్ నాయక్,ఎస్ఐ రవికుమార్, ఎస్ఐ ఎం.రాజేందర్ రెడ్డి,క్రైమ్ బృందం సహాయంతో న్యాయస్థానం ముందు హాజరుపరిచారు.

# 19న జరగాల్సిన బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం, బీఆర్ఎస్ ఎల్పీ సమావేశం 21వ తేదీకి వాయిదా



**ఠాకూర్ జీవన్ సింగ్.**

**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్16 (సూర్యరేఖ)** బీఆర్ఎస్ పార్టీ అధినేత కే.చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు ఈ నెల19వ తేదీన నిర్వహించాల్సిన బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం మరియు బీఆర్ఎస్ ఎల్పీ సమావేశాన్ని ఈ నెల 21వ తేదీకి వాయిదా వేయడం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఠాకూర్ జీవన్ సింగ్ మాట్లాడుతూ...ఈ నెల19వ తేదీతో పార్లమెంట్ సమావేశాలు ముగియనున్న సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు కూడా ఈ సమావేశంలో పాల్గొనడం కోసమై వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన ఈ నెల 21వ తేదీన తెలంగాణ భవన్ వేదికగా నిర్వ హించే బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో గౌరవ పార్లమెంట్ సభ్యులు శాసన మండలి సభ్యులు,శాసన సభ్యులు పాల్గొనను న్నారని ఠాకూర్ జీవన్ సింగ్ వివరించారు.

# తెలంగాణపై పట్టు తప్పిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాజీనామా చేస్తారా.?

**ఇద్దరు పెద్ద తలకాయల నాయకత్వం మార్పుతోనే తెలంగాణాలో బీజేపీ పుంజుకుంటుంది..**

**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్16(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ తెలంగాణ ఎంపీలతో గత వారం భేటీ అయిన ప్రధాని మోడీ,మీకంటే అసదుద్దీన్ ఓవైసీ నయం అంటూ ప్రధాని మోడీ మండిపడి మీరు సోషల్ మీడియాలో యాక్టివ్గా లేరు అన్నది వాస్తవమే..అయితే భారతీయ జనతా పార్టీ తెలంగాణలో నాయకత్వ లోపాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి భావిస్తున్నారా అయితే కిషన్ రెడ్డి నాయకత్వం నుండి ఎప్పుడు తప్పుకుంటారని పార్టీ నాయకుల్లో గుస గుసలు మొదలైనాయి. మీటింగ్ విషయాలు బయటకు లీక్ చేయొద్దని మోడీ చెప్పారని అయినా ఎవరో లీక్ చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అనడం నాయకత్వ లోపమని ఒప్పుకుంటారా అని క్రింది స్థాయి నాయకులూ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. వాళ్ళు మెంటల్ గాళ్ళు వారెవరో చెప్తే నేను చర్యలు తీసుకుంటానాని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చిట్ చాట్ లో తెలపడం హాస్యాస్పదం అని, తెలంగాణను ఇద్దరు నాయకుల కనుసన్నలలో రాజకీయం నడుస్తోందని,కేంద్రం ద్రుష్టి సారించి తెలంగాణాలోని బీజేపీ పెద్ద తలకాయల నాయకత్వం మార్పుతోనే తెలంగాణాలో బీజేపీ పుంజుకుంటుందని పలువురు పార్టీ శ్రేణులు మనసులోని మాట వ్యక్తం చేశారు.

## తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,డిసెంబర్16(సూర్యరేఖ)** తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డిని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జనంపల్లి వెంకటేశ్వరరెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొండల్ రెడ్డి,కిషన్ నాయక్,లు పాల్గొన్నారు.ఈ సందరరేగా శివసేనరెడ్డి రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయాలని దానికి తగిన విధంగా పనిచేయాలని సూచించారు.గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా మారిందని,త్వరలో జరగబోయే ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుంది మా ముగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.పార్టీలో పనిచేస్తున్న నాయకులకు కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని, అందుకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.

## నేడు తెలంగాణ భవన్ వేదికగా శ్రీఅయ్యప్పస్వామి మహా పడిపూజ..



**నాంపల్లి,హైద్రాబాద్, డిసెంబర్16(సూర్యరేఖ)** తెలంగాణ భవన్ వేదికగా తలసాని సాయికిరణ్ యాదవ్ గురుస్వామి, చిరుమిళ్ల రాకేశ్ గురుస్వామిల చేతుల మీదుగా జరుగు శ్రీఅయ్యప్ప స్వామి మహాపడిపూజ మహోత్సవంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అయ్యప్పస్వామి కృపకు పాత్రులు కాగలరని బీఆర్ఎస్ పార్టీ నాంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ సిహెచ్.ఆనంద్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...శ్రీఅయ్యప్ప స్వామి మహాపడిపూజ మహోత్సవ ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ హాజరవుతారని తెలిపారు.ఆహ్వానించువారు శ్రీతలసాని సాయి కిరణ్ యాదవ్ గురుస్వామి,చిరుమిళ్ల రాకేశ్ గురుస్వామి అని సిహెచ్. ఆనంద్ కుమార్ గౌడ్ తెలిపారు.

## దివ్యాంగ ఓటర్లపై ప్రత్యేక ద్రుష్టి సాదించాలి..

**దివ్యాంగుల మండల అధ్యక్షుడు మెండె మల్లేష్**



**చెన్నూర్,డిసెంబర్16(సూర్యరేఖ)** భీమారం మండల కేంద్రంలో మూడవ విడతలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో దివ్యాంగులకు వృద్ధులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని భీమారం మండల దివ్యాంగుల అధ్యక్షుడు మెండె మల్లేష్ అధికారులను కోరారు. మండలంలో 11 గ్రామపంచాయతీలలో దివ్యాంగులకు,వృద్ధులకు ఓటు వేయడానికి వీల్ చైర్లు అందుబాటులో ఉంచాలని,దివ్యాంగ ఓటర్లపై ప్రత్యేక దృష్టి సాదించాలి.ఓటు హక్కు ఉన్న దివ్యాంగులందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా వారికి పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని,ఇంటి నుంచి కదల్లేని, నడవలేని వారిని ఇంటి నుంచి పోలింగ్ కేంద్రాలకు తరలించేలా రవాణా ఏర్పాట్లు చేయాలి.వారి కోసం ప్రత్యేకంగా వీల్ చైర్లను తెప్పించి అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద ఉంచాలి అన్నారు. ప్రత్యేక వాహనాలు కేటాయించి వాటి ద్వారా ఇంటి నుంచి దివ్యాంగ ఓటర్లను తీసుకుని వచ్చి వీల్చైర్ల ద్వారా పోలింగ్ బూత్ వద్దకు తీసుకెళ్లాలి మళ్లీ పోలింగ్ కేంద్రం నుంచి ఇంటికి అదే ప్రత్యేక వాహనాలలో తీసుకెళ్లాలి అని కోరారు.ప్రతి పోలింగ్ బూత్ లో రాంప్ అందుబాటులో ఉంచాలని,దివ్యాంగులకు, వృద్ధులకు క్యూలైన్ తో ప్రమేయం లేకుండా నేరుగా ఓటు వేయడానికి అవకాశం ఇవ్వాలని అధికారులను కోరారు.

# పత్రం అందజేసిన రాష్ట్రంలో మాల జాతి అంతరించిపోకుండా చూడాలి





ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి పత్రం అందజేసిన రాష్ట్ర మాల సంఘాల జేఏసీ

**ఉప్పల్,డిసెంబర్16(సూర్యరేఖ)**తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ చట్టం తీసుకువచ్చి,ఎస్సీలలోని 59 కులాలు ఉండగా 58కులాలకు పూర్తిగా అన్యాయం చేస్తున్న ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని వెంటనే అన్ని కులాలకు సమన్యాయం చేసే విధంగా ఎస్సీ వర్గీకరణ సవరణ చట్టాన్ని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని రాష్ట్ర మాల సంఘాల జేఏసీ కోరారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డికి తెలంగాణ మాల సంఘాల జేఏసీ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు.తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చేస్తున్న ధర్మ పోరాటానికి పూర్తిగా మద్దతు తెలిపాలని కోరారు.తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలను మాల విద్యార్థులకు మాల నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని తెలంగాణ అసెంబ్లీలో మాతరపున పోరాడాలని. మాల సంఘాల జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ మందాల భాస్కర్,గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జేఏసీ చైర్మన్ బేరాబాలకిషన్ (బాలన్న),ఉప్పల్ నియోజకవర్గం మాల సంఘాల జేఏసీ నాయకులు మాస శేఖర్, బత్తుల రమేష్,బత్తుల దిలీప్,అలక నరసింహారావు, సఖి గంగాధర్ రావు,మాల సంఘాల ఉప్పల్ నియోజకవర్గం నాయకులు ఎం.శేఖర్,పి.ప్రసాద్ రావు,ఎం. శ్రీనివాస్, ఎం.రఘువరన్ ఏ.వీర,ఎన్. రాంబాబు బి.అర్జున్ కే.రాములు డి.పురుషోత్తం లు పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గాన్ని సన్మానించిన కంటారెడ్డి..



**నిజాంపేట,డిసెంబర్16(సూర్యరేఖ)** మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామ పంచాయితీలకు నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,వార్డ్ సభ్యులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,మెదక్ నియోజక వర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి,ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారికి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వజ్జ కనకరాజు ఉప సర్పంచ్ బక్కోల్ల రమేష్,వార్డు సభ్యులు కంతుల కనకవ్వ,బక్కోల్ల నవీన్,బక్కోల్ల సంధ్య చంద్రకళ,మాజీ సర్పంచ్ జీడి నారగౌడ్, కొమురయ్య,జీడి నారగౌడ్,స్వామి,శ్రీశైలం, నర్సింలు,రాజు,స్వామి,సత్తయ్య,లింగం,మల్లేశం,ప్రసాద్,మహంకాళి,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అవాంఛనీయ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు..

ఎస్పై డి.హరిత



**ఖమ్మం,డిసెంబర్16(సూర్యరేఖ)** కల్లూరు మండల పరిధిలో జరిగే గ్రామ పంచాయతీ స్థానిక ఎన్నికలలో ఏపార్టీ వారైనా అవాంఛనీయ సంఘటనలకు పాలు పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని,వివాద స్వత పోస్టులు పెట్టిన,పార్టీ పరంగా ప్రచారం నిర్వహించిన,సోషల్ మీడియాపై పోలీసు నిఘా ఉంటుందని తెలియజేశారు. గ్రామపంచాయతీ ఎన్నికలకు ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు సహకరించాలని కోరారు.

## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్





**రామంతపూర్,డిసెంబర్16(సూర్యరేఖ)** రామంతపూర్ మార్కండేయ స్వామి టెంపుల్ లో కాంతా రావు గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇరుముడి కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ పాల్గొన్నారు.ఈ సందరరేగా 60 మంది అయ్యప్ప స్వాములకు టవల్స్ అందజేయడం జరిగింది. మతసామరస్యానికి మహమ్మద్ రఫీక్ ప్రతికగా నిలుస్తూ గాంధీనగర్ ఫంక్షన్ హాల్ లో సుమారు 600 మంది అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడంతో పాటు ఇటీవల శబరిమలైకి వెళ్లిన అయ్యప్ప స్వాములకు కావాల్సిన ఏర్పాట్లను సొంత డబ్బులతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మోహన్ స్వామి,వాసుస్వామి, పోలినేడు స్వామి బాల్ రాజ్ స్వామి గంగపుత్ర భాస్కర్,పైల ఆదినారాయణగౌడ్,గాయత్రిగౌడ్, జిమ్ సందీప్ మొహమ్మద్ నయీమ్ సూరి స్వామి,మధు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐ సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపిన వనంపల్లి జైపాల్ రెడ్డి



**రాజేంద్రనగర్,డిసెంబర్16(సూర్యరేఖ)** మైలార్ దేవ్ పల్లి పోలీసుస్టేషన్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని నూతన ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ అన్నారు.రాజేంద్రనగర్ జోన్ మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సత్యనారాయణను సీపీఐ ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందరరేగా వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. కాటేదాన్ ప్రాంతంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కార్మికులు అధిక సంఖ్యలో ఉంటారని వారికి సహాయ సహకారాలు ఉండాలని కోరారు. స్థానికంగా కార్మికులు కర్షకులు పని చేసే వారు ఉంటారని,వారికి అండగా నిలువాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్ష,కార్యదర్శులు టి.ఆనంద్, ఈ.సాయిలు ఏ.రాజు,మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ సబ్ రిజిస్టార్ కార్యాలయాన్ని బోడుప్పల్ కు తరలించవద్దు

మంత్రికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,డిసెంబర్16 (సూర్యరేఖ)**ఉప్పల్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని బొడుప్పల్ కి తరలించవద్దని రాష్ట్ర గృహనిర్మాణ,రెవెన్యూ సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు.ఉప్పల్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని బోడుప్పల్ కు తరలిస్తే ప్రజలకు ఇబ్బందికరంగా ఉంటుందని మంత్రికి వివరించారు.అలాగే కాప్రా సబ్ రిజిస్టర్ కార్యాలయం నూతన భవనం ఏర్పాటు చేయాలని మంత్రిని ఎమ్మెల్యే కోరారు.సానుకూలంగా స్పందించిన మంత్రి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్,బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## రూ.54 లక్షలతో బుడగ జంగాల స్మశాన వాటికలో చేపట్టిన అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్



**ఉప్పల్,డిసెంబర్16(సూర్యరేఖ)** నాచారం బుడగ జంగాల స్మశాన వాటికలో 54 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అధికారులతో కలిసి మంగళ వారం పర్యవేక్షించారు.ఈ సందర్భంగా స్మశానవాటికలో నిర్మించిన స్థానాల గదులను,బర్నింగ్ ప్లాట్ఫారం, వెయిటింగ్ హాల్ లను పర్యవేక్షించడం జరిగింది. స్మశానవాటికలో చిందరవందలుగా పిచ్చి మొక్కలు ఉన్నాయని వాటిని కూడా తొలగించి స్మశాన వాటికలో పాములు రాకుండా చేయాలని అధికారులకు కార్పొరేటర్ సూచించారు. స్మశాన వాటికలో ఏర్పాటుచేసిన కరెంటు స్తంభాలకు వీలైనంత త్వరలో వీధిలైట్లు ఏర్పాటు చేయిస్తామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు.స్మశాన వాటిక అభివృద్ధిపై బుడగ జంగాల పెద్దలు చాలా సంతోషం వ్యక్తం చేయడం జరిగింది.మొత్తం నియోజకవర్గంలోనే బుడగ జంగాల కంటూ ప్రత్యేక స్మశాన వాటిక ఏర్పాటు కావడం కార్పొరేటర్ ప్రత్యేక చొరవతో అభివృద్ధి చెందడం సంతోషం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఈ.బాలకృష్ణ ఏ.ఈ.వినీత్ వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్,బిఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్ లడ్డు,శివ, నరసింహ అంజయ్య, కృష్ణయ్య,రాము శంకర్,కృష్ణ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బుర్ర మహేందర్ కన్నెస్వామి ఆధ్వర్యంలో బ్లాంకెట్లు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నేత సర్వ బాబుయాదవ్



**ఉప్పల్,డిసెంబర్16 (సూర్యరేఖ)** నాగేష్ గుప్త గురుస్వామి నారాయణగురుస్వామి ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి టెంపుల్ నుంచి శబరిమల యాత్రకు బయలుదేరిన కన్నె స్వాములకు హరివరాసనం సన్నిధిలో కన్నె స్వామి మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బ్లాంకెట్లను మంగళవారం బిఆర్ఎస్ నాయకులు సర్వబాబు యాదవ్ అందజేశారు.అనంతరం అయ్యప్పస్వామి టెంపుల్ పూజారి శ్రీకేష్ నంబూరి గురుస్వామి, విశ్వనాథ్ గురుస్వామి,నీలాచలం గురుస్వామి, వెంకటరావుగురు స్వాములను ఘనంగా సత్కరించారు.

## కామారెడ్డి సరిహద్దుల్లో పెద్దపులి సంచారం..

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవి శాఖ అధికారుల సూచన..



**నిజాంపేట,డిసెంబర్16(సూర్యరేఖ)**కామారెడ్డి,మెదక్ జిల్లాల సరిహద్దుల్లో పెద్దపులి సంచరించడంతో గ్రామాల్లోని పశువులపై దాడులు చేసే అవకాశం ఉన్నదని గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారి విద్యాసాగర్ తెలిపారు.నిజాంపేట మండలంలోని నస్కల్, నందగోకుల్,చల్మెడ,జిల్లా సరిహద్దు గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.పెద్దపులి ఏ సమయంలోనైనా రావచ్చని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని నిరంతరం ఫారెస్ట్ అధికారులు గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు.రాత్రి వేళలో ప్రజలు పొలాల వద్దకు వెళ్లవద్దని గ్రామ ప్రజలకు సూచించారు.

## ఘనంగా అయ్యప్ప ఆలయ సన్నిధిలో గణపతి హెూమం..



**నిజాంపేట,డిసెంబర్16(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయ సన్నిధి ఆవరణలో అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో మహాగణపతి హెూమ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామ పురోహితులు వేలేటి లక్ష్మణ శాస్త్రి మాట్లాడుతూ...లోకకళ్యాణార్థం గ్రామస్తులందరూ అష్ట ఆయురారోగ్యాలతో ఉండాలని గణపతి హెూమం చేపట్టామన్నారు. అయ్యప్ప స్వాములు 45 రోజులు కఠోర ఉపవాస దీక్షలు చేసి ఆహరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి ఆలయానికి రేపు ఇరుముడితో శబరియాత్ర బయలుదేరుతామన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు విజయవంతం చేయాలని అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# అత్యాధునిక అగ్రి-టెక్ పుస్తకాల ఆవిష్కరణ







పాల్గొన్న డాక్టర్ గోపాల్ లాల్,డాక్టర్ రవిశంకర్,లు

**రాజేంద్రనగర్,డిసెంబర్16(సూర్యరేఖ)** వ్యవసాయంలో నూతన ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు నూతన ఆవిష్కరణలను రచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని నార్మ్ యాక్టింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్,ప్రముఖ స్టార్ట్-అప్ మెంటర్,అడ్వైజర్,నార్మ్-ఏ-ఐడియా డాక్టర్ రవిశంకర్,లు అన్నారు. మంగళవారం వారు రచించిన మూడు పుస్తకాలను ఆవిష్కరించారు.అందులో అగ్రి-డేటా అనలిటిక్స్ వ్యవసాయంలో రిమోట్ సెన్సింగ్,జీఐఎస్ అప్లికేషన్స్,డ్రోన్ టెక్నాలజీ,క్రాప్ మానిటరింగ్‌లో ఏఐలను ఆవిష్కరించారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ. అగ్రి-డేటా అనలిటిక్స్ సెన్సార్‌ల నుంచి స్మార్ట్ నిరయాల వరకు-ఈ పుస్తకం పర్యావరణాన్ని పరిశీలించి కొలిచే సెన్సార్‌లతో ప్రారంభించి, పంటనిర్వాహణ,సుస్థిరత,లాభదాయకతను రూపొందించే స్మార్ట్ నిరయాల వరకు విస్తరించి,వ్యవసాయ-డేటా అనలిటిక్స్ పూర్తి నిరంతరాయంగా పాఠకులకు మార్గనిర్దేశం చేయడానికి రూపొందించినట్లు తెలిపారు.వ్యవసాయంలో రిమోట్ సెన్సింగ్, జీఐఎస్ అప్లికేషన్స్ పుస్తకం రిమోట్ సెన్సింగ్, జీఐఎస్ అప్లికేషన్ల పూర్తి స్పెక్ట్రమ్ ద్వారా పాఠకులకు మార్గనిర్దేశం చేసేందుకు వాస్తవ-ప్రపంచ కేస్ స్టడీలను అందిస్తుందని,ఇది స్పెక్ట్రల్ సూచికలు ఇమేజ్ వర్గీకరణ నుండి ప్రాదేశిక మోడలింగ్ ఖచ్చితత్వ వ్యవసాయ వర్క్‌ఫ్లోల వరకు-అవసరమైన భావనలను కవర్ చేస్తుందని అదే సమయంలో అగ్రి-జియోస్పేషియల్ టెక్నాలజీలో సవాళ్లు,భవిష్యత్తు అవకాశాలను కూడా పరిష్కరిస్తుందన్నారు. డ్రోన్ టెక్నాలజీ,క్రాప్ మానిటరింగ్‌లో ఏఐ పుస్తకం డ్రోన్ సిస్టమ్‌లు వ్యవసాయంలో ఉపయోగించే సెన్సార్‌ల రకాలు సంక్లిష్ట ఇమేజ్ డేటాను అర్థం చేసుకునే ఏఐ అల్గారిథమ్‌లను వివరించారు.వాస్తవ-ప్రపంచ కేస్ స్టడీస్,ఉత్తమ అభ్యాసాలు ఆచరణాత్మక వర్క్‌ఫ్లోల ద్వారా,డ్రోన్ నడిచే విశ్లేషణలు ఎలా మెరుగుపడుతున్నాయో ఇది వివరిస్తుందని తెలిపారు.ఈ పుస్తకాలు వ్యవసాయంలో ఏఐ,డ్రోన్‌లు,ఉపగ్రహ చిత్రాల అనువర్తనాలతో ప్రత్యేకమైనవని అత్యాధునికమైనవన్నారు.గ్రామ పాఠశాల,భారత్ మండి వ్యవస్థాపకుడు,అకాడెమిక్ అమెరికా డాక్టర్ రవిశంకర్ 130 దేశాలలో డేటా సైన్స్ సీ ఏఐ-ఎంఎల్ కోసం అక్రిడిటేషన్ సర్టిఫికేషన్ ప్రమాణాలను రూపొందించడంలో ప్రపంచ ఆలోచనా నాయకుడని వివరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు పరిశోధకులు రైతులు ఏజీ టెక్ స్టార్టప్ కమ్యూనిటీకి ఈ పుస్తకాలు చాలా సహాయకారిగా ఉంటాయన్నారు. పుస్తకాలు18 దేశాలలో ఆన్‌లైన్‌లో అమెజాన్‌లో అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు.

# శబరిమలై యాత్ర పూర్తి చేసుకొని రేపు కాటేదాన్ కు రానున్న స్వాములు







**రాజేంద్రనగర్,డిసెంబర్16(సూర్యరేఖ)**సువరభూమి శబరిమల మహాపాదయాత్ర నవంబర్ 8వ తేదీన కాటేదాన్ శ్రీఅయ్యప్ప దేవాలయం నుంచి బయలుదేరిన స్వాములు తిరిగి ఈనెల18వ తేదీన రానున్నారు.38 మంది స్వాములతో శ్రీవెంకటేశం గురుస్వామి 18వ సారి పూర్తి చేసుకోవాలని సంకల్పంతో ఈ సంవత్సరం శబరిమలకు నాలుగో పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు.ఈ సందరరేగా ఈ సారి నారికేల్ల గురుస్వామిగా 18వ సారి పడిపూజ ఘనంగా కందూర్ శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాపడిపూజ జరుపుకొని 37 రోజులు ప్రతిరోజు 35 నుండి 40 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ శబరిమలై అయ్యప్పస్వామి వారి దర్శనం పూర్తి చేసుకున్నట్లు తెలిపారు.ఈ మేరకు తిరిగి కాటేదాన్ అయ్యప్ప దేవాలయంకు చేరుకునే సందరరేగా వారికి పలువురు స్వాములు స్వాగతం పలికారు.

# తప్పు ఎవరు చేసినా శిక్ష అనుభవించవలసిందే





ఎమ్మెల్యే మదన్మోహన్

**కామారెడ్డి,డిసెంబర్16(సూర్యరేఖ)** హింసాత్మక సంఘటనలకు,నేరాలకు,హింసను ప్రోత్సహించే వారు ఎంతటి వారైనా శిక్ష అనుభవించవలసిందేనని ఎమ్మెల్యే మదన్మోహన్ స్పష్టం చేశారు.చట్టాన్ని గౌరవించకుండా చేతుల్లోకి తీసుకోవడం నేరం అలాంటి వారిని ఉపేక్షించడం జరగని పని,నేరాలకు పాల్పడే వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కోరడం జరిగిందని ఎమ్మెల్యే మదన్మోహన్ స్పష్టం చేశారు. ఎల్లారెడ్డి మండలం సోమార్పేట్ గ్రామంలో దురదృష్టవశాత్తు జరిగిన ప్రమాద ఘటనలో గాయపడిన బిట్ల భారతి (హైదరాబాద్ యశోద ఆసుపత్రి),బాలమణి (వెల్లన్స్ హాస్పిటల్) చికిత్స పొందున్న వారిని స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ పరామర్శించారు.ఈ సందర్భంగా బాధితులకు తక్షణ ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబాలకు ధైర్యం చెప్పారు.ఎమ్మెల్యే సంబంధిత ఆసుపత్రులలోని వైద్యులతో మాట్లాడి గాయపడిన వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులపై సమాచారం తెలుసుకున్నారు. బాధితుల ప్రాణాలను కాపాడేందుకు ఖర్చుకు వెనకాడకుండా అత్యుత్తమ మెరుగైన చికిత్స అందజేయాలని వైద్యులను ఆదేశించారు.ఈ క్రమంలో బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడిన కష్ట సమయంలో బాధిత కుటుంబ సభ్యులకు భరోసాగా ఉంటానని, అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.ఎల్లారెడ్డి మండలం సోమార్పేట్ గ్రామంలో జరిగిన ఈ ప్రమాద ఘటన అత్యంత దురదృష్టకరం,హృదయ విదారకం.ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవలి హెచ్చరించారు. ఎస్పీ,డీఎస్పీలతో ఇప్పటికే మాట్లాడడం జరిగిందని సంపూర్ణ విచారణ చేపట్టి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని ఆదేశించామని చెప్పారు. ఉద్రిక్తను ప్రోత్సహించిన వారిపై సంఘటనకు పాల్పడిన వారిపై చట్టరీత్య చర్యలు తక్షణమే తీసుకోవాలని పోలీసు సూచించారు.

## కల్వకుంటకు బస్సు మంజూరుకు హామీ మైనంపల్లి..



**నిజాంపేట,డిసెంబర్16 (సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి గత కొద్ది రోజులుగా ఆర్టీసీ బస్సు రావడం లేదని గ్రామ ప్రజలు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి మెదక్ డిపో మేనేజర్ డీఎంతో మాట్లాడి గ్రామానికి బస్సు మంజూరుకు హామీ ఇచ్చారు.దీంతో గ్రామ ప్రజలు మైనంపల్లికి ధన్యవాదాలు తెలిపారు.

## గ్రామాభివృద్ధికి అనునిత్యం శ్రమిస్తా..

కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచ్ ముత్యాల సరిత మధుసూదన్ రెడ్డి...



**నిజాంపేట, డిసెంబర్16 (సూర్యరేఖ)** గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం పనిచేస్తానని వెంకటాపూర్ (కె)గ్రామ సర్పంచ్ ముత్యాల సరిత మధుసూదన్ రెడ్డి,లు అన్నారు. గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికల్లో భాగంగా గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల సరిత బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పై మెజారిటీతో గెలుపొందారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామ ప్రజల అభివృద్ధి, పారదర్శక పాలనతో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలులో పరదర్శకంగా వ్యవహారిస్తానని ఈ విజయం తన వ్యక్తిగత గెలుపు కాదని,గ్రామ ప్రజల విశ్వాసానికి ప్రతీక మాత్రమేనని గ్రామ ప్రజల విశ్వాసానికి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. సమస్యల పరిష్కారానికి అందరి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.ఈ ఎన్నికలలో నాకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్క ఓటర్ మహాశయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న అన్య బాలకృష్ణ



**ఉప్పల్,డిసెంబర్16 (సూర్యరేఖ)** శ్రీనగర్ కాలనీ మాజీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లమల్ల యాదయ్య నివాసంలో మంగళవారం రేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది.ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవంలో ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు అన్య బాలకృష్ణ,న్యూభారత్ నగర్ కాలనీ అధ్యక్షులు జాజుల నాగేశ్వర్ గౌడ్, న్యూ భారత్ నగర్ కాలనీ జనరల్ సెక్రెటరీ కప్పరి ఎల్లేష్ కుమార్ తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## పుట్టినరోజు సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే ఆశీర్వాదం తీసుకున్న బీఆర్ఎస్ నేత నిరంజనచారి



**ఉప్పల్,డిసెంబర్16(సూర్యరేఖ)** ఉప్పల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భాషాపల్లి నిరంజనచారి జన్మదినం సందర్భంగా మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసానికి వెళ్లి కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిరంజనచారిని ఘనంగా సత్కరించి స్వీట్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిరంజన్ ఆచారి ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించి ఆశీర్వాదం తీసుకొని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆకుల మహేందర్,జెట్ట కిషోర్,కడిగే శేఖర్, అలెగ్జాండర్, రామ్ రెడ్డి,బద్దం జ్ఞానేశ్వర్ గౌడ్, బందారం రాఘవేందర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# పీఎంశ్రీ ఏపీఎస్ డబ్ల్యూఆర్ గురుకుల విద్యార్థుల జంబోరి విజయం రాష్ట్రానికి గర్వకారణం







**జాతీయస్థాయిలో ఏపీకి మూడవ స్థానం**

**13 విభాగాల్లో అవార్డుల పంట**

**మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన కలిసిన విద్యార్థుల బృందం**

**- విద్యార్థులను అభినందించిన మంత్రి డోలా..**

**తాడేపల్లిగూడెండిసెంబర్ 16 ( మీ వార్త ప్రతినిధి )** పెద తాడేపల్లి లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం విద్యార్థులు లక్నోలోని జంబొరిలో సాధించిన విజయం రాష్ట్రానికి గర్వకారణం అని సామాజిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు.మంగళవారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యాలయాల సంస్థ సెక్రటరీ ప్రసన్న వెంకటేష్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపల్ బి. రాజారావు స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులు మంత్రి డోలా ను సచివాలయంలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడలు సాంస్కృతిక స్కౌట్ అండ్ గైడ్స్ లాంటి వాటిలో రాణిస్తే ఉన్నత విద్య ఉద్యోగ అవకాశాలు సులభంగా లభిస్తాయి అన్నారు. జాతీయ స్థాయిలో జరిగిన జంబొరిలో దేశవ్యాప్తంగా 20వేల మంది విద్యార్థులు స్కౌట్ అండ్ గైడ్ లో పాల్గొన్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి సుమారు 450 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. పశ్చిమగోదావరి జిల్లా నుంచి పెద తాడేపల్లి లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల చెందిన 56 మంది విద్యార్థులు పాల్గొని 9 విభాగాల్లో అవార్డులు సాధించారన్నారు, గురుకుల పాఠశాల సాధించిన విజయంతో జాతీయస్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మూడవ స్థానం లభించిందన్నారు.కృషి పట్టుదలతో విద్యార్థులు సాధించిన అవార్డులు రాష్ట్రానికి గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొని విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు.ఎంచుకున్న రంగంలో విజయం సాధించేందుకు కృషి పట్టుదలతో ముందుకు సాగాలన్నారు.ప్రభుత్వం అందిస్తున్న విద్యా వనరులను సద్విని చేసుకుని నైపుణ్య అభివృద్ధిని పెంపొందించుకోవాలని సూచించారు.విద్యార్థుల జంబోరి విజయంలో కీలక పాత్ర పోషించిన ప్రిన్సిపల్ రాజారావును ప్రత్యేకంగా మంత్రి డోలా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యాలయాల సంస్థ అదనపు కార్యదర్శి సునీల్ రాజ్ కుమార్, జాయింట్ కార్యదర్శి రూపావతి, స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







# సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అండతో,పరమేశన్న చొరవతో మల్లాపూర్ అభివృద్ధికి మరింత కృషి





**నెమలి అనిల్ కుమార్**

**ఉప్పల్,డిసెంబర్16(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ లోని అంబేద్కర్ విగ్రహం నుండి భవానినగర్ కమాన్ వరకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి చొరవతో సుమారు రూ.52 లక్షలతో మంజురై సిసి రోడ్డు పనులు ప్రారంభంకానున్నాయి,ఈ సందర్బంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ మీద ఉన్న కృతజ్ఞత భావంతో మంగళవారం స్థానికులు రేవంతన్న చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పరమేశ్వర్ రెడ్డి,లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఓల్డ్ మల్లాపూర్,భవానినగర్ కాలనీ పఠాన్ బస్తీ పరిసర ప్రాంత ప్రజలు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పి.జి.సుదర్శన్,దంతూరి రాజు కప్పర సాయిగౌడ్ తాండ్ర శ్రీకాంత్ రెడ్డి కోయలకొండ రాజేష్ కోయగూర బాలరాజ్ ప్రభాకర్ రెడ్డి,సురేష్ గౌడ్ ఎస్. వి.కిట్టు ఫసుద్దీన్ జానీ భాయ్,పర్వతాలు వి.శ్రీనివాస్ మహేష్ నాయక్,రుపేందర్ రెడ్డి ఫిరోజ్ రవి యాది జయంత్ గౌడ్,వంగవీటి రింకు వినేష్ యాదవ్ వంశీ,మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు జమీలా బేగం,నిర్మలరెడ్డి,శైలజగౌడ్, ఇష్రాత్ భానో ఇంతియాజ్ లావణ్య,తదితరులు పాల్గొన్నారు.

# కాశీబుగ్గ ఆలయంలో స్వామికి నవరతన్ ఇండోరియా దంపతులు రుద్రాభిషేకం





**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్16(సూర్యరేఖ)** కిషన్ భాగ్ మూసి పరివాహక ప్రాంతంలో గల సుప్రసిద్ధ ప్రాచీన మహిమాన్విత శ్రీకాశీ బుగ్గ దేవాలయంలో శ్రీపరశురామ సేవా మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు నవరతన్ ఇండోరియా వారి సతీమణి లలిత ఇండోరియా దంపతులు పండిత్ విజయ్ సింగ్ మహారాజ్ చేతుల మీదుగా శివ లింగానికి భక్తి శ్రద్ధలతో రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులకు తీర్ధ ప్రసాద వితరణ గావించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాశీ బుగ్గ దేవాలయం హైదరాబాద్ లోని కిషన్బాగ్లో మూసీ నది ఒడ్డున ఉన్న ఒక పురాతన శివాలయం,దీని ప్రత్యేకత భూమిలోపల ఉన్న శివలింగానికి నిరంతరాయంగా నీటితో అభిషేకం జరుగుతుందని అన్నారు.దీనిని 1822లో రాఘవ్ రామ్జీ నిర్మించారని,ఈ నీటికి ఔషధ గుణాలు ఉన్నాయని భక్తుల నమ్మకం అని తెలిపారు.ఇక్కడ శివలింగం నుండి నిరంతరం ప్రవహించే నీరు మూసీ నదిలో కలుస్తుందని,దీనిని నిత్య జలాభిషేకం అనికూడా అంటారని,ఇది సంవత్సరమంతా కొనసాగడం ఆలయం ప్రత్యేకమని అన్నారు.ఈ కార్యక్రమంలో స్వామి సేవకులు లక్ష్మణ్ యాదవ్,శివ యాదవ్,విశాల్ యాదవ్,అమిత్ యాదవ్,సోను సింగ్ తదితరులు పాల్గొని సేవలు అందించారు.

## బాధితులను పరామర్శించిన కేటీఆర్,మాజీ ఎమ్మెల్యే సురేందర్



**కామారెడ్డి,డిసెంబర్16(సూర్య రేఖ)** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం సోమవారంపేట గ్రామంలో భారత రాష్ట్ర సమితి బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి అతని కుటుంబ సభ్యులు మరియు అతని అనుచరులపై ప్రత్యర్థి తమ్ముడు ట్రాక్టర్ తో దాడి చేసిన విషయం జిల్లాలో కలకలం రేపింది.ఈ ఘటనలో బాధితులను భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంగళవారం ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు సురేందర్,తో కలిసి పరామర్శించారు.తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ ఘటనలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థిని అతని అనుచరులను కుటుంబ సభ్యులను కాంగ్రెస్ అభ్యర్థి పాపయ్య సోదరుడు డాక్టర్ తో ఢీకొట్టించగా నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి.తమకు వ్యతిరేకంగా ఎవరు పోటీ చేయవద్దని,రాష్ట్రంలో తామే అధికారంలో ఉన్నామని,తమను ఎవరు ఏం చేయలేరని నిందితుడు ఈ దారుణానికి పాల్పడినట్లు స్థానికులు చెబుతున్నారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని కేటీఆర్ అధికారులను కోరారు. హత్యా రాజకీయాలను ఉపేక్షించేది లేదని,దాడికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని కేటీఆర్ అధికారులను కోరారు.బాధితుల పక్షాన ఎల్లప్పుడూ అండగా ఉంటామని వారికి భరోసా కల్పించారు.

## మధిర మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు






**ఖమ్మం,డిసెంబర్16(సూర్యరేఖ) :** మధిర మున్సిపల్ కార్యాలయాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మున్సిపల్ కమిషనర్,సిబ్బందితో వివిధ అంశాలపై సమీక్ష జరిపారు. కార్యాలయంలో సిబ్బంది హాజరు,విధుల నిర్వాహణ,కాంట్రాక్టు ఉద్యోగుల వివరాలు,వేతనాల చెల్లింపు ప్రక్రియలను తెలుసుకున్నారు. ప్రజా పాలన కింద వచ్చిన దరఖాస్తుల పరిష్కార స్థితిని పరిశీలించారు. తరువాత నూతన మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి సంబంధించిన మ్యాప్ ను ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించి వివరాలు తెలుసుకున్నారు. కార్యాలయం పరిసరాల్లో పరిశుభ్రతను కూడా పరిశీలించారు.

## డివిజన్ల పునర్వ్యవస్థీకరణ లోపాలపై దృష్టి పెట్టాలి..

**స్థానికుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలి..**

**కౌన్సిల్ సమావేశంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ విజ్ఞప్తి**





**రాజేంద్రనగర్, డిసెంబర్16 (సూర్యరేఖ) :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన డివిజన్ల పునర్విభజనలో చోటుచేసుకున్న లోపాలను సరిదిద్దాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని ఆమేరకు నడుచుకోవాలని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఏర్పడిన అస్తవ్యస్తమైన సరిహద్దుల సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కౌన్సిల్ సమావేశంలో అధికారులను కోరారు. పునర్వ్యవస్థీకరణలో భాగంగా స్థానిక ప్రజలు,ప్రజాప్రతినిధులు లేవనెత్తిన ప్రధాన సమస్యలను ఆయన కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్లో దాదాపు 80 వేల ఓట్లు ఉన్నాయని వివరించారు.ఇతర డివిజన్లతో పోల్చుకుంటే మైలార్ దేవ్ పల్లి డివిజన్ ను 3 డివిజన్లుగా ఏర్పడాలని అలాగే చిన్నగా ఉన్న నార్సింగి మున్సిపాలిటీని మూడు డివిజన్లుగా ఏర్పాటు చేశారని,మణికొండలో 60వేల జనాభా ఉన్న రెండు డివిజన్లకు మాత్రమే పరిమితం చేశారని వివరించారు.అంతేకాకుండా రాజేంద్రనగర్ ఆనుకొని ఉన్న జల్ పల్లి మున్సిపాలిటీని మూడు డివిజన్లుగా విభజించి అదే శంషాబాద్ జనాభా ఉన్న మున్సిపాలిటీలో రెండు డివిజన్లను మాత్రమే ఏర్పాటు చేశారని అన్నారు.ఈ అసంబద్ధమైన డివిజన్ల ఒకసారి పునఃపరిశీలించి ప్రజాప్రతినిధుల సూచనలు,సలహాలు తీసుకొని డివిజన్లను ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ మేరకు ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని వాటిని పునః పరిశీలించాలని కౌన్సిల్ సమావేశంలో డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కడుపులో పెట్టి చూసుకుంటాం

స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ కోర్టుల వల్లనే కొన్ని స్థానాలలో ఓటమి..

మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో సుమారు 80 మంది కాంగ్రెస్ లో చేరికలు..







**నిజాంపేట,డిసెంబర్16(సూర్యరేఖ)** స్థానిక గ్రామ సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కొన్ని స్థానాలలో గెలవక పోవడానికి ప్రధాన కారణం కాంగ్రెస్ పార్టీ కోవర్ట్ లని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు.ఈ సందర్భంగా ఆయన నిజాంపేట మండలం కల్వకుంట గ్రామంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ లో కోవర్టులు ఉండటం వల్లనే కొన్ని స్థానాలలో బిజెపి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందారని మీడియా సమావేశంలో తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ కుటుంబం 10 ఏళ్లలో దోచుకోవడం దాచుకోవడమేగా పనిగా పెట్టుకుని రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందన్నారు.ఈ రోజుల్లో ఒక సర్పంచ్ అభ్యర్థి నుండి వార్డు మెంబర్ గా గెలవాలంటే తప్పకుండా డబ్బులు పంచితేనే గెలిచే పరిస్థితి ఏర్పడిందని రాజకీయాల్లో పోటీ చేయాలంటే అభ్యర్థులు పోటీ చేయలేని పరిస్థితి నెలకొందని దీనికి కారణం బిఆర్ఎస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు.గతంలో బిఆర్ఎస్ పార్టీ వీడిన ఈటెల రాజేందర్ ను బిజెపి పార్టీ నుండి పోటీ చేస్తున్న అతనిపై కెసిఆర్ విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేసింది నిజం కాదన్నారు.రాష్ట్రంలో వచ్చే ప్రతి ఒక్క రూపాయి ప్రజల సొమ్మే అని ఎవరి అబ్బ సొమ్ము కాదని గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి కొన్ని వేల కోట్ల రూపాయలను వాడుకొని రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా మార్చిన ఘనత కెసిఆర్ దే అన్నారు. కాంగ్రెస్ పార్టీపై సోషల్ మీడియా అసత్య ప్రచారాలు చేయడం ఎంతవరకు సమంజసం అని గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి చూసి ఓర్వలేకనే కావాలని అసత్య ప్రచారాలు చేస్తున్నారని సోషల్ మీడియా పై మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లలోనే సంక్షేమ అభివృద్ధి పనులు చేపడుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి రైతులకు రుణమాఫీ ఉచిత కరెంటు, రైతుబంధు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించింది నిజం కాదని మీ గుండెలపై చేతివేసుకొని చెప్పాలని ప్రతిపక్ష నాయకులకు సవాల్ విసిరారు. కావాలనే కాంగ్రెస్ పార్టీలోనే కొందరు కోవర్టుల మరి బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు మద్దతుగా ఉంటూ పార్టీ ప్రతిష్టలను దెబ్బతీస్తున్నారని ఎవ్వరు ఎన్ని ఎత్తుగడలేసిన కాంగ్రెస్ పార్టీకి నష్టం ఏం జరగదని పార్టీలో ఇప్పుడు ఉన్న కార్యకర్తలను కడుపులో పెట్టి చూసుకుంటామని తెలిపారు. అనంతరం కల్వకుంట గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన రంగరాజ కిషన్ కు నిజాంపేట రామాయంపేట ఉమ్మడి మండలాల బాధ్యతను అప్పగిస్తున్నామని గ్రామంలో గ్రామ ప్రజలకు ఏదైనా సమస్య ఉన్నట్లయితే రంగరాజా కిషన్ దృష్టికి తీసుకువచ్చే వాటి సమస్యను పరిష్కరిస్తామని గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు కచేరి,కుల సంఘాలకు కమ్యూనిటీ భవనాలు,గ్రామానికి బస్సు,వివిధ సంవత్సర పరిష్కారాన్ని కృషి చేస్తామని తెలిపారు. అలాగే కల్వకుంట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ చింతల స్వామితో పాటు సుమారు 80 మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన కార్యకర్తలను కడులో పెట్టి చూసుకుంటామన్నారు. నిజాంపేట మండలాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్,మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి,రాజు,సుప్రభాతరావు, యాదగిరి రవీందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి,భాస్కర్ గౌడ్, రమేష్ రెడ్డి,వెంకటేశం,సరాఫ్ యాదగిరి,రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## మీ డబ్బు,మీ హక్కుపై ఈనెల 20న జిల్లాలో శిబిరం..

క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల కోసం డిసెంబర్ 31వరకు ప్రత్యేక కార్యక్రమం..

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




**ఖమ్మం,డిసెంబర్16(సూర్యరేఖ)**కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వశాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా "మీడబ్బు, మీ హక్కు"అనే ఇతివృత్తంతో క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల సమస్యను పరిష్కరించేందుకు చేపట్టిన కార్యక్రమం డిసెంబర్ 31వరకు కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.క్లెయిమ్ చేసుకోని బ్యాంకు పొదుపులు, షేర్లు,డివిడెండ్లు మ్యూచువల్ ఫండ్లు,భీమా, తదితరాలను క్లెయిమ్ చేసుకునేందుకు వీలు కల్పించాలన్న లక్ష్యంతో ఎంసీఏ,ఆర్బీఐ,సెబీ, ఐఆర్డీఏఐ, పీఎఫ్ఆర్డీఏ,బ్యాంకులు ఉమ్మడి శిబిరాలను నిర్వహిస్తాయని,ఇందులో భాగంగా ఈ నెల 20న (శనివారం)ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 11.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ఉమ్మడి శిబిరం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్ల వివరాలు ఆర్బీఐ ఉద్గమ్ వెబ్సైట్ ద్వారా పొందవచ్చని,క్లెయిమ్ చేసుకోని ఆర్థిక పరమైన ఆస్తుల వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు ఉమ్మడి శిబిరంలో బ్యాంకుశాఖ,భీమా సంస్థ,మ్యూచువల్ ఫండ్ సంస్థ,శిబిరంలోని స్టాక్ బ్రోకరేజీ సంస్థ,ఆన్లైన్ ద్వారా స్టాక్ బ్రోకర్లలో దేనినైనా సంప్రదించవచ్చని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు

## ఒళ్ళు జలదరించే నల్లత్రాచు నాగరాజు





రైతు వేదిక దగ్గరికి రావడానికి భయపడుతున్న రైతులు..

**నారాయణపేట జిల్లా ప్రతినిధి,డిసెంబర్16 (సూర్యరేఖ)** మరికల్ మండల కేంద్రంలో గలరైతు వేదిక ప్రాంగణంలో రైతులకు దర్శన మిచ్చిన నల్లత్రాచు నాగుపాము,ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ. రైతు వేదిక చుట్టూ పరిసరాలలో ఎన్నడూ ఇటువంటి పామును చూడలేదని,నేరుగా పామును చూస్తుంటే ఒళ్ళు జలదరిస్తుందని,చుట్టు పక్కల గల గొర్రె కాపరులు,బర్రెల కాపరులు రైతులు భయాందోళనకు గురవుతున్నారు. అక్కడున్నా వ్యవ సాయశాఖ అధికారులు రైతువేదిక దగ్గర రైతులు లోపలికి వచ్చేటప్పుడు ముందు,వెనక చూసి,అడుగు పెట్టాలని అజాగ్రత్తగా ఉండకూడదని రైతులకు అవగాహన కల్పించారు.

## లింగారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ కు శుభాకాంక్షలు తెలిపిన భారతీయ కిసాన్ సంఘం సభ్యులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి,డిసెంబర్16 (సూర్యరేఖ)** దామరగిద్ద మండలం,లింగారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గా భారతీయ కిసాన్ సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు కావలి మొగలప్ప గెలుపొందిన సందర్బంగా ఆయనకు ప్రత్యేకంగా రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబావారి బృందం కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వెంకోబా మాట్లాడుతూ... నిరంతరంగా ప్రజల పక్షాన రైతు పక్షాన సేవలందించిన కారణంగా ప్రజల లోపల మంచి గౌరవ స్థానం సంపాదించుకొని,మంచి రైతు నాయకుడిగా పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నందున ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించు కోవడం జరిగినది.గ్రామానికి మంచి సేవలందిస్తూ మండలంలో ప్రజలకు ఆయన నిస్వార్థ సేవలు అందించాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో బొంబాయి ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ వెంకటప్ప,జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్,పిడ్డంపల్లి మల్లికార్జున్ మున్నాన్ పల్లి,మధ్యలబిడ్ సుభాష్, మండల అధ్యక్షుడు తదితరులు పాల్గొని అభినందించడం జరిగింది.

## ప్రతి జిల్లాలో సర్పంచుల కోసం లీగల్ సెల్ ఏర్పాటు

**కరీంనగర్ :** రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులను ఇబ్బంది పెట్టాలని చూస్తే సహించేది లేదని, వారి రక్షణ కోసం ప్రతి జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రత్యేక న్యాయ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్లో రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి గెలుపొందిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులను అభినందిస్తూ, వారికి భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన బిఆర్ఎస్ మద్దతుదారులు కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు భయపడవద్దని కేటీఆర్ భరోసా ఇచ్చారు. "మిమ్మల్ని సస్పెండ్ చేస్తాం, ఇబ్బంది పెడతాం అని ఎవరైనా అధికారులు గానీ, పాలకపక్ష నేతలు గానీ బెదిరిస్తే ఒక్క క్షణం కూడా ఆలోచించకండి. వెంటనే పార్టీని సంప్రదించండి. మీ కోసం ప్రతి జిల్లాలో లీగల్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం.

## తండ్రి అంత్యక్రియలు నిర్వహించి కోరిక నెరవేర్చిన తనయ



**ఖమ్మం,డిసెంబర్16(సూర్యరేఖ):** తన కూతురే అంత్యక్రియలు నిర్వహించాలనే తన చివరి కోరికను ఓ కూతురు నెరవేర్చింది.తండ్రి తన కూతురే అంత్యక్రియలు నిర్వహించాలనే తన చివరి కోరికను కూతురు నేరవేర్చారు.ఈ సంఘటనకు సంబంధించి ఆయన కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..సత్తుపల్లికి చెందిన ఓరుగు పుల్లయ్య (75) వయోభారంతో కూడిన అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఆయనకు మగ సంతానం లేకపోవడంతో కొడుకే కర్మకాండలు నిర్వహించాలనే సాంప్రదాయానికి భిన్నంగా ఆయన కోరిక మేరకు తన పెద్దకూతురు దుబ్బాల కృష్ణవేణి తానే కర్మకాండలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బంధువులు మిత్రులు పాల్గొన్నారు.ఆడ కూతుర్ని అభినందించారు.

## శ్రీలత నర్సింగ్ హెూం లైసెన్స్ రద్దు చేయాలి..

డాక్టర్ నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి

బిజెపి రాష్ట్ర నేత కొయ్యల ఏమాజి డిమాండ్



**బెల్లంపల్లి,డిసెంబర్16 (సూర్యరేఖ)** ఓ నిండు ప్రాణం పోవడానికి కారణమైన డాక్టర్ ఎం. శ్రీలత లైసెన్స్ రద్దు చేయాలని,శ్రీలత నర్సింగ్ హెూమ్ ను సీజ్ చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జడ్పీటీసీల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు. డాక్టర్ నిర్లక్ష్యం వల్లనే ప్రాణం పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మంచిర్యాలలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఉన్న శ్రీలత నర్సింగ్ హెూమ్ కు కాగజ్ నగర్ పట్టణానికి చెందిన కుమ్మరి పద్మ వసంతరావు దంపతులు డెలివరీ కోసం ఆసుపత్రికి 15వ తేదీన వచ్చారు. మధ్యాహ్నం ఒంటి గంటకు హాస్పిటల్ లో పద్మను అడ్మిట్ చేశారు.కానీ 3:46 గంటలకు చెకప్ చేసి ఆపరేషన్ చేస్తానని చెప్పి రాత్రి తొమ్మిది గంటల వరకు కూడా ఆమెను పట్టించుకోలేదు.రాత్రి తొమ్మిది గంటలకు డాక్టర్ వచ్చి కడుపులో ఉన్న బిడ్డ పల్స్ అందడం లేదని,ప్రాణం హై రిస్క్ లో ఉందని ఆపరేషన్ చేయకుండా ఆపేశారు.తర్వాత ఆపరేషన్ చేయడంతో అప్పటికే ఆలస్యమై కడుపులో బిడ్డ చనిపోయిందని ఏమాజి ఆవేదన వ్యక్తం చేశారు. బిడ్డ మృతికి కారణమైన డాక్టర్ శ్రీలత లైసెన్స్ రద్దు చేసి, నర్సింగ్ హెూమ్ లైసెన్స్ రద్దు చేయాలని,బాధిత కుటుంబానికి 25లక్షల నష్ట పరిహారం చెల్లించాలని ఏమాజి డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్,డిఎం అండ్ హెచ్ ఓకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.బాధిత కుటుంబ సభ్యులను ఏమాజి,ఎస్.సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు దుర్గం ఎల్లయ్య, దుర్గం రాజేశ్వర పరామర్శించారు.

## బాపన్ పల్లిలో బొడ్రాయి వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు

పాల్గొన్న బాపన్ పల్లి నూతన సర్పంచ్ గవి నోళ్ల శ్రీనివాస్



**దామరగిద్ద,డిసెంబర్16(సూర్యరేఖ) :** బాపన్ పల్లిలో మంగళవారం బొడ్రాయి ఏర్పాటు చేసి సంవత్సరం అయిన సందర్భంగా బాపన్ పల్లి గ్రామంలో బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాపన్ పల్లి నూతన సర్పంచ్ గవి నోళ్ల శ్రీనివాస్,ఉప సర్పంచ్ అంజప్ప,గ్రామ మాజీ సర్పంచ్ గవి నోళ్ల లక్ష్మప్ప ఊరబాయి తిప్పన్న మాజీ ఎంపీటీసీ శేఖర్,రాధాకృష్ణ నింగమొల్ల ఉమాపతి,బోయిని గజాలప్ప గవి నోళ్ల జనార్దన్,ఎరుకలి రాములు,యాదగిరి సంతోష్, దొబ్బలి రాములు మెడేపల్లి దేవేందర్,చిన్నగారి నర్సప్ప గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు. గ్రామంలో మూడు బొడ్రాయిలకు పూజలు నిర్వహించడం జరిగింది. గ్రామంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా నూతన సర్పంచ్ మాట్లాడుతూ..ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# ఖమ్మం జిల్లాలో పరిశ్రమల విస్తరణకు వేగవంతమైన చర్యలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం,డిసెంబర్16(సూర్యరేఖ)** జిల్లాలో చిన్న మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం రఘునాథపాలెం మండలం జింకల తండా పువ్వాడ నగర్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల మౌళిక వసతుల అభివృద్ధి సంస్థ (టిజిఐఐసి)కు కేటాయించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు.పరిశ్రమలు నెలకొల్పడానికి స్థలం అనుకూలమైన పరిస్థితులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... కేటాయించిన భూమి యొక్క విస్తీర్ణం,సరిహద్దులు, రహదారి అనుసంధానం,మౌళిక సదుపాయాల లభ్యతను సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించారు.ప్రస్తుతం ఉన్న మొత్తం స్థలంను సేత్వార్, కాస్రా,నక్షా మ్యాప్ లను ఆధారంగా సమగ్రంగా సర్వే చేసి సరిహద్దులు కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం జిల్లాను పరిశ్రమలకు అనుకూల కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తున్నదని టిజిఐఐసి ద్వారా కేటాయించిన భూములను సమర్థవంతంగా వినియోగించి ఆర్థిక అభివృద్ధిని సాధించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మైనింగ్ ఏడీ సాయినాథ్,పరిశ్రమలశాఖ జీఎం సీతారాంనాయక్, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## నల్ల శ్రీనివాస్.అంబిక సహకారంతో సాయి భోజన్



**బెల్లంపల్లి,డిసెంబర్16 (సూర్యరేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గం కాసిపేట మండలం కోనూరు గ్రామపంచాయతీ తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన నిత్యదాత ట్రస్ట్ సభ్యుడు నల్ల శ్రీనివాస్ ఉపసర్పంచ్‌గా ఎన్నికైన సందర్భంగా మంగళవారం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సాయి భోజన్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బాయిజమ్మ సాయిభక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నల్ల శ్రీనివాస్ అంబిక సహకారంతో నిర్వహించగా గర్భిణులు బాలింతలు, డయాలసిస్ రోగులు,అన్నార్తులు భోజనం స్వీకరించారు.ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి మాట్లాడుతూ...సేవే లక్ష్యంగా మానవ సేవాకార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్,సభ్యులు,సేవకులు,దాత నల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అన్నదానం, సేవలకు సహకరించదలచిన వారు ట్రస్ట్ మేనేజర్ 8106550532,ఫౌండర్స్ 9959269975, 9949041595లను సంప్రదించాలని తెలిపారు.

# నిరాశ్రయులకు అండగా నిలిచిన ట్రాఫిక్ పోలీసులు, సర్కిల్ అధికారులు







**వికలాంగ వృద్ధున్ని షెల్టర్ హోంకు తరలింపు**

**రాజేంద్రనగర్,డిసెంబర్16(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో నిరాశ్రయులకు పోలీసులు అధికారులు అండగా నిలిచారు.సర్కిల్ పరిధిలో నిరాశ్రయుడికి తల దాచుకుంటున్న ఓ వృద్ధికి చేయూతనిచ్చారు.వివరాల ప్రకారం.. వికలాంగుడు అయిన వృద్ధున్ని గుర్తించి అతనని వైద్యం కోసం,శారీరక మానసిక జాగ్రత్తల కోసం షెల్టర్ హోంకు తరలించారు.ఇందులో భాగంగా ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్,డీపీఓ,లాఅండ్ ఆర్డర్ పోలీసులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి బాటలు వేయండి....

**ధన్వాడ నూతన సర్పంచుకు విన్నపాలు..**

**ధన్వాడలో సమస్యలే సమస్యలు..**



**ధన్వాడ,డిసెంబర్16(సూర్యరేఖ) :** గత రెండేళ్లుగా పాలకవర్గం లేకపోవడంతో ధన్వాడలో ఎక్కడి సమస్యలు అక్కడ పేరుకుపోయాయి. ప్రధానంగా ధన్వాడలోని పలు వార్డుల్లో వీధిలైట్ల సమస్య తీవ్రంగా ఉంది వీధిలైట్లు లేకపోవడంతో పలు ఏరియాల్లో రాత్రి సమయంలో చీకటిగానే ఉంటున్నాయి... ఎంపీ,ఎమ్మెల్యే సొంత గ్రామం ధన్వాడ అని చెప్పుకోవడానికి మాత్రమే ఉంది తప్ప రెండేళ్లయినా వీధిలైట్లు లేకపోవడంతో చీకటిగా కనిపిస్తున్న ఎవరూ పట్టించుకోలేదన్నారు. పలుమార్లు పత్రికల్లో వీధిలైట్ల సమస్యపై విన్నవించినా సమస్య తీరలేదు ప్రస్తుతం నూతనంగా ఎన్నికైన పంది జ్యోతి తన పలుకుబడితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని నిధులతో పాటు ఎంపీ ఎమ్మెల్యే సొంత నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.గతంలో ధన్వాడలో ముగ్గురు ఎంపీటీసీలు బిజెపికి చెందిన వారే,ఎంపీపీ బీజేపీకి చెందిన వారే అని తెలుపుతున్నారు.జెడ్పీటీసీ బిజెపికి చెందిన వారే,కానీ ధన్వాడకు తమ పలుకుబడితో సొంతంగా 20 లక్షల నిధులు కూడా తీసుకురాలేదన్నారు.గతంలో జరిగిన మాదిరిగా కాకుండా సర్పంచ్ పంది జ్యోతి తమ సొంత పలుకుబడితో ధన్వాడకు ఎంపీ నిధులను ఎక్కువ తీసుకొచ్చి ధన్వాడను అభివృద్ధి పథంలో తీసుకురావాలని,అందుకు ధన్వాడ పట్టణంలో ఉన్న ప్రజలంతా మద్దతు నుంచి అభివృద్ధికి ఎల్లప్పుడు మీకు సహకరిస్తామని ప్రజలు తెలుపుతున్నారు.కేంద్రం రాష్ట్రమిచ్చే నిధులతోనే సరిపెట్టకుండా పలుకుబడితో ప్రత్యేకంగా నిధులు తీసుకురావాలని ధన్వాడ ప్రజలు కోరుతున్నారు.

# మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు

**పోలీస్ శాఖ నుండి ప్రజలకు ముఖ్యసూచనలు..**





**చెన్నూర్,డిసెంబర్16(సూర్యరేఖ)** మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భీమారం మండలంలోన పోలీస్ శాఖ మరియు సంబంధిత విభాగాల సమన్వయంతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.ఎన్నికలు శాంతియుతంగా నిష్పాక్షికంగా జరగడానికి క్రింది సూచనలు జారీ చేశారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి తప్పనిసరిగా పాటించాలి అభ్యర్థులు, రాజకీయ పార్టీలు,ప్రజలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని సంపూర్ణంగా పాటించాలి.సైలెంట్ పీరియడ్ అమలు,పోలింగ్‌కు 44 గంటల ముందుగా మంగళవారం సాయంత్రం 5:00 గంటలనుండి పోలింగ్ పూర్తయ్యే వరకు సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుంది. ఈ సమయంలో క్రింది కార్యకలాపాలు పూర్తిగా నిషేధించబడతాయి. ఎన్నికల సభలు, సమావేశాలు,ఇంటింటా ప్రచారం లౌడ్‌స్పీకర్ వినియోగం ర్యాలీలు మరియు బైక్ ర్యాలీలు, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు,పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక పహారా దళాలు నిఘా పర్యవేక్షణ బృందాలు,రూట్ మొబైలస్ట్రైకింగ్ ఫోర్స్తో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టబడ్డాయి.ఈ ఏర్పాట్లు రామగుండం సీపీ ఆదేశాల మేరకు,డీసీపీ మంచిర్యాల్ వారి పర్యవేక్షణలో అమలు చేయబడ్డాయి.సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదు ఎలక్షన్ కోడ్ ఉల్లంఘన చేసినచో గ్రూప్ అడ్మిన్లు పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. 100 మీటర్ల పరిధిలో గుంపులు గుమికూడరాదు,పోలింగ్ కేంద్రాల చుట్టూ 100 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడటం నిషేధం.. అభ్యర్థులు,పార్టీ కార్యకర్తలు అక్కడ సమూహాలుగా ఉండరాదు.పోలింగ్ స్టేషన్‌లో మొబైల్ ఫోన్లకు అనుమతి లేదు.ప్రజలు పోలీసులకు సహకరించాలి,ఫలితాల అనంతరం ర్యాలీలకు అనుమతి లేదు,ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తరువాత విజయోత్సవ ర్యాలీలు బైక్ ర్యాలీలు భారీ వేడుకలు పూర్తిగా నిషేధించబడ్డాయి. ఎన్నికలు ప్రశాంత,నిష్పక్షపాత వాతావరణంలో జరగడానికి ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలి.ఎవైనా అనుమానాస్పద వ్యక్తులు, చర్యలు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

## సింగరేణి నూతన సీఎండీ గా దేవరకొండ కృష్ణ బాధ్యతలు స్వీకరణ..



**మందమర్రి,డిసెంబర్16(సూర్యరేఖ)** సింగరేణి సంస్థ ప్రస్తుత సీఎండీ ఎన్.బలరామ్ ఏడు సంవత్సరాల డిప్యూటేషన్ అనంతరం మాతృ విభాగానికి తిరిగి వెళుతున్న నేపథ్యంలో సింగరేణికి సీఎండీ (ఎఫ్ఏసీ)గా దేవరకొండ కృష్ణ భాస్కర్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం ఆయన సింగరేణి భవన్ లో బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రస్తుత ఛైర్మన్ ఎన్.బలరామ్ నుండి బాధ్యతలను తీసుకున్నారు.ఆయనకు సింగరేణి డైరెక్టర్లు,జీఎంలు స్వాగతం పలికారు.డి.కృష్ణ భాస్కర్ 2012 బ్యాచ్ కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి ప్రస్తుతం ఆయన తెలంగాణ ట్రాన్స్కో సీఎండీగానూ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.అలాగే తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి స్పెషల్ సెక్రటరీగానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలో ఆయన రాజన్న సిరిసిల్ల,సిద్దిపేట జిల్లాలకు కలెక్టర్ గా విధులు నిర్వహించారు.తెలంగాణ ఇండస్ట్రీస్ శాఖకు డైరెక్టర్,రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక శాఖకు స్పెషల్ సెక్రటరీ గా వ్యవహరించారు.

# కుష్ఠు వ్యాధి నిర్మూళనకు చొరవ

**రంగారెడ్డి జిల్లా వైద్య,ఆరోగ్య అధికారి డాక్టర్ లలితా దేవి**




**రాజేంద్రనగర్,డిసెంబర్16(సూర్యరేఖ)** రంగారెడ్డి జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ కార్యాలయంలో జాతీయ కుష్ఠువ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కుష్ఠువ్యాధి గుర్తింపు ఉద్యమం,ఎల్‌సీడీసీ కార్యక్రమంపై జిల్లాలోని జిల్లా స్థాయి అధికారులు వైద్యాధికారులు,సిబ్బందికి శిక్షణ కార్యక్రమం వర్క్ షాప్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య,ఆరోగ్య అధికారి డాక్టర్ లలితా దేవి మాట్లాడుతూ...ఈ కార్యక్రమం డిసెంబర్ నెల 18వ తేది నుండి 31వ తేదీ వరకు జరుగుతుందని ఈ రోజులలో ఆశా కార్యకర్తలు ఉదయం ప్రతీ ఒక్కరి ఇంటికి వెళ్లి అందరినీ లేప్రసి వ్యాధి లక్షణాల కోసం పరీక్షలు చేస్తారని చెప్పారు. అనుమానం ఉన్నవారిని దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపిస్తారని చెప్పారు.ప్రతీ ఒక్కరూ అంకితభావంతో పనిచేసి కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. జిల్లా ఉపవైద్య ఆరోగ్య అధికారి,డాక్టర్ పాపారావు మాట్లాడుతూ...వ్యాధి వ్యాప్తి చెందే విధానం లక్షణాలు,చికిత్స గురించి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు.జిల్లా పారా మెడికల్ అధికారి సులోచన,కుష్ఠు వ్యాధి గుర్తింపు ఉద్యమంలో ప్రతీ రోజు,సర్వే చేసే విధానం రిపోర్టులు తయారు చేసే పద్ధతి వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రోగ్రాం అధికారులు,ఉప జిల్లా వైద్య,ఆరోగ్య అధికారులు వైద్యాధికారులు లేప్రసి సిబ్బంది,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

# పోలింగ్,కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్**





**కొల్చారం,డిసెంబర్16(సూర్యరేఖ)** శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలింగ్ జరిగే మండలాల్లో,గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద బిఎస్ఎన్163 చట్టం అమల్లో ఉంటుందని కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.మంగళవారం కొల్చారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్ లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్ ను గ్రామ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ 161 సర్పంచ్ స్థానాలకు, 1220వార్డు స్థానాలకు మూడో విడత ఎన్నికలకు ఏర్పాటులు పూర్తి చేయడం జరిగిందని,విధులు నిర్వహించే అధికారులు క్రమశిక్షణగా విధులు నిర్వహించడానికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి బ్యాలెట్ బాక్సులతో బయలుదేరడం జరిగిందని పోలింగ్ స్టేషన్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.మొదటి రెండో విడత పోలింగ్ నమోదులో మెదక్ జిల్లా 89 శాతం నమోదయిందని, రాష్ట్రంలో 05స్థానంలో ఉన్నదన్నారు.పెద్ద ఎత్తున ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకుని ఓటింగ్ శాతం నమోదులో మన జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు.గ్రామ పంచాయితీ ఎన్నికలను విజయవంతం చేసేందుకు విధులు నిర్వహించే అధికారులు పోలింగ్,కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని సూచించారు.ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది తమకు ఇచ్చే పోలింగ్ సామాగ్రిని చెక్ లిస్ట్ లో సరిచూసుకోవాలని,ఏమైనా సామాగ్రి లేకుంటే వెంటనే రిటర్నింగ్ అధికారుల దృష్టికి తీసుకొస్తే ఇవ్వడం జరుగుతుందన్నారు.ఆయా గ్రామ పంచాయతీలలోని పోలింగ్ స్టేషన్లకు వెళ్లాక ఇబ్బంది పడకుండా పోలింగ్ నిర్వహణకు అవసరమైన ప్రతి ఒక్క వస్తువును ప్రీసైడింగ్ అధికారులు తమ వద్ద ఉంచుకోవాలన్నారు.గ్రామ పంచాయతీ మూడో విడత ఎన్నికలు జరుగు ఆయా మండలాల గ్రామపంచాయతీలలో 163 (విఎన్ఎస్)చట్టం పగడ్బందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. సైలెన్స్ పీరియడ్ అమలులోకి వస్తుందని తెలిపారు.పోలింగ్ ముగిసే వరకు ఎలాంటి బహిరంగ సభలు,ర్యాలీలు ఊరేగింపులు ఏ విధమైన ప్రచారాలు నిర్వహించరాదని ఆయన స్పష్టం చేశారు. సైలెన్స్ పీరియడ్‌లో ప్రజలు గుంపులుగా చేరరాదని స్పష్టం చేశారు.పోలింగ్‌కు ముందు మరియు పోలింగ్ సమయంలో యంత్రాంగం పటిష్ఠ పర్యవేక్షణ చేపట్టాలని ఎలాంటి ఎన్నికల ఉల్లంఘనలు జరుగకుండా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని,ఏదేని ఉల్లంఘన జరిగినట్లు గమనిస్తే ఎన్నికల సంగం ఆదేశాల మేరకు తగుచర్యలు తీసుకోబడునని అన్నారు.15 సాయంత్రం ఐదు గంటల నుండి163 బి.ఎన్.ఎస్ చట్టం 18వ తారీకు ఉదయం10 గంటల వరకు ఉంటుందని తెలిపారు.జిల్లాలో ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా,పారదర్శకంగా,ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల సంగం మార్గదర్శకాలు పాటించాలని ఆయన ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇతర సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని విభజించిన తీరును తప్పుపట్టిన నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి





**రాజేంద్రనగర్,డిసెంబర్16(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని విభజించిన తీరు అసంబద్ధంగా ఉందని నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.జీహెచ్ఎంసీలో వార్డుల డీలిమిటేషన్ పై అభ్యంతరాలు సూచనల పై ప్రత్యేకంగా చర్చించారు.ప్రత్యేక సమావేశం మేయర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశం లో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,లు మాట్లాడుతూ ప్రధానంగా రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని చూస్తే మూడు డివిజన్ లుగా చేశారన్నారు. నార్సింగి,మణికొండ,కోకాపేట్ మూడు డివిజన్లు గా విభజించారన్నారు.మణికొండ సర్కిల్ సుమారు లక్ష ఓట్లు ఉన్న ప్రాంతమని 2డివిజన్లుగా విభజించారన్నారు.పాత మైలార్ దేవ్ పల్లిలో ఉన్న గగన్ పహాడ్ గ్రామాన్ని రాజీవ్ నగర్ లో చేర్చడం జరిగిందన్నారు.అదేవిధంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్లో ఉన్న ప్రేమావతి పేట్ భవానికాలనీ రాజేంద్రనగర్ లో చేర్చడం శంషాబాద్, శివరాం పల్లి ప్రాంతానికి అన్యాయం జరుగుతుందని అన్నారు.శంషాబాద్ మున్సిపాలిటీని 2డివిజన్లు కాకుండా 3డివిజన్లు చేయాలని,మేయర్ ను కోరారు.నార్సింగి వచ్చిన డివిజన్లో కేవలం15 వేల ఓట్ల కంటే ఎక్కువ రావడం లేదన్నారు.అదే విధం గా శంషాబాద్ కొత్వాల్ గూడ,అందులో ఒక్క డివిజన్లో దాదాపు 40నుంచి 50వేల ఓట్లు అవుతా ఉన్నాయన్నారు. శంషాబాద్ ను మూడు డివిజన్ లాగా విభజించితేనే చాలా బాగుంటుం దని తన అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. అదేవిధంగా మణికొండ,అల్కాపూర్ రెండు డివిజన్లో చూస్తే దాదాపుగా 40నుంచి 50వేల ఓట్లు అవుతుందన్నా రు.దాన్ని కూడా డివిజన్లో పెంచాలని మేయర్ ను కోరారు.శివరాంపల్లి గ్రామాన్ని సులేమాన్ నగర్ డివిజన్ లో చేర్చడం ఆ ప్రాంతానికి తీవ్ర అన్యాయమని,సరియైన ప్రణాళిక వేసి అందరికీ న్యాయం జరిగే విధంగా పునర్విభజన చేయాలని అన్నారు.వీటిపై సీరియస్ యాక్షన్ తీసుకోవాలని మరొక సారి మేయర్ ను కోరారు.

# జిల్లాలో 3వ విడత ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,డిసెంబర్16(సూర్యరేఖ)** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో జరగనున్న 3వ విడత ఎన్నికల కొరకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.మొదటి, రెండు విడతల ఎన్నికలను అధికారుల సమన్వయంతో జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందని,ఈ క్రమంలో 3వ విడత ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు.ఈ నెల 17వ తేదీన ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్,మధ్యాహ్నం 2గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని, ఫలితాల వెల్లడి అనంతరం ఉపసర్పంచ్ ఎన్నిక జరుగుతుందని తెలిపారు.3వ విడత ఎన్నికలలో భాగంగా జిల్లాలోని చెన్నూర్,మందమర్రి,కోటపల్లి, భీమారం,జైపూర్ మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్,వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయని తెలిపారు.ఇందులో 102 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను 390 నామినేషన్లు వచ్చాయని,4 స్థానాలు ఏకగ్రీవం కాగా 98 స్థానాలకు ఎన్నికలు జరగను న్నాయని తెలిపారు. 868 వార్డు సభ్యుల స్థానాలకు గాను 1 వేయి 905 నామినేషన్లు వచ్చాయని 4 స్థానాలలో నామినేషన్లు రాకపోవడం/ సరైన నామినేషన్లు సమర్పించ కపోవడం మినహాయించి153 స్థానాలు ఏకగ్రీవం కాగా 711 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు.ఈ ఎన్నికలలో 52వేల 810 మంది పురుషులు,54 వేల75 మంది మహిళలు,4 మంది ఇతరులు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేయడంతో పాటు పోలింగ్ సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా నిష్పక్షపాతంగా వినియోగించుకోవాలని తెలిపారు.

## రామాయంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా చింతల స్వామి..



**రామాయంపేట,డిసెంబర్16(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా చింతల స్వామి మంగళవారం నియమితులయ్యారు. ఈ మేరకు నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంటలో జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అధికారికంగా ప్రకటించారు.పార్టీ పటిష్టత,కార్యకర్తల సమన్వయం, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం దృష్టిలో ఉంచుకుని స్వామిని అధ్యక్షుడిగా నియమించి నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.చింతల స్వామి నియామకం పట్టణ కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని నేతలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పట్టణంలో కాంగ్రెస్ కార్యకర్తలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.మెదక్ చౌరస్తాలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి గజవాడ నాగరాజు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం టపాసులు పేల్చుతూ మిఠాయిలు పంపిణీ చేశారు.పార్టీ బలో పేతానికి కృషి చేస్తానని,ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతానని నూతన అధ్యక్షుడు చింతల స్వామి ఈ సందర్భంగా తెలిపారు.రానున్న రోజుల్లో పట్టణ కాంగ్రెస్‌ను మరింత శక్తివంతంగా తీర్చిదిద్దుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గజవాడ నాగరాజు,దేమే యాదగిరి,రమేష్ రెడ్డి,సుందర్ సింగ్, చింతల యాదగిరి కంభంపాటి విప్లవ కుమార్, నాగులు,అల్లాడి వెంకట్ దోమకొండ యాదగిరి, ఎలిశెట్టి అశోక్,దేవుని నర్సింలు,దామోదర్ దేవుని రంజిత్ శివకుమార్,జీడిపల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా క్వార్టర్ ల కౌన్సిలింగు..



**మందమర్రి,డిసెంబర్15(సూర్యరేఖ)** సింగరేణి ఎన్సిడబ్లుఏ ఉద్యోగులకు మందమర్రి ఏరియాలోని సిఈఆర్ క్లబ్ లో మంగళవారం సింగరేణి ఆధ్యర్యంలో క్వాటర్స్ కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ కౌన్సిలింగ్ కు మందమర్రి, శ్రీరాంపూర్,బెల్లంపల్లి ఏరియలకు112 క్వాటర్స్ ప్రకటించగా,200 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా,29 మంది ఎన్.సి.డబ్ల్యూ.ఎ మందమర్రి, శ్రీరాంపూర్,బెల్లంపల్లి ఏరియ ఉద్యోగులకు పారదర్శకంగా క్వార్టర్స్ కేటాయించడం జరిగిందని సీనియర్ పర్సనల్ అధికారి కార్తీక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివై పిఎం ఆసిఫ్,ఓఎస్ పర్సనల్ డిపార్ట్ మెంట్ రాజలింగు పాల్గొన్నారు.

## పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వేపై మూడు కార్లు ఢీ.. భారీగా ట్రాఫిక్ జామ్







**రాజేంద్రనగర్,డిసెంబర్16 (సూర్యరేఖ)** పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్‌వే పై కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది.మంగళవారం ఉదయం ఆరాంఘర్ నుండి మెహిదీపట్నం వైపు వెళ్తున్న కారు అదుపుతప్పి ఎక్స్‌ప్రెస్ వేపిల్లర్ నంబర్ 112 వద్ద డివైడర్‌ను ఢీకొట్టింది.వరుసగా మూడు కార్లు ఒకదానిని ఒకటి ఢీకొన్నాయి.దీంతో పలువురు ప్రయాణికులు గాయపడ్డారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. ప్రమాదానికి గురైన కార్లు రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది.దీంతో కార్లను తొలగించి వాహనాలను క్లియర్ చేస్తున్నారు.ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉన్నది.

# డేంజర్ జోన్‌లో 'రామ్ పోతినేని' కెరీర్.. హిట్ పడాల్సిందే!



టాలీవుడ్ హీరో రామ్ పోతినేని సరైన విజయం కోసం ఏడేళ్లుగా ఎదురుచూస్తున్నాడు. ఇస్మార్ట్ శంకర్ (2019) విజయం తర్వాత తనకు సరైన హిట్ దక్కలేదు. రెడ్, రొమాంటిక్, ది వారియర్, స్కంద వంటి సినిమాలు వచ్చినప్పటికీ ఏదీ కూడా ప్రేక్షకులను మెప్పించలేదు. రీసెంట్‌గా విడుదలైన ఆంధ్రా కింగ్ తాలుకా మూవీకి పాజిటివ్ రివ్యూలు వచ్చాయి. కానీ, పట్టుమని రెండు వారాలైన గట్టిగా థియేటర్స్‌లో రన్ కాలేకపోయింది. ప్రస్తుతం రామ్ 40ఏళ్లకు దగ్గర్లో ఉన్నాడు. కొద్దిరోజులుగా తన పెళ్లి వార్తలు కూడా సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలోనే తన సినీ కెరీర్ కూడా పెద్దగా చెప్పుకునే విధంగా లేదు. ఇలాంటి సమయంలో ఆయన నిర్ణయం ఎటూ అనేది తేల్చుకోవడం కాస్త కష్టమే అని చెప్పాలి. స్కంద వంటి మాస్ సినిమాను కూడా జనం చూడలేదు. డబుల్ ఇస్మార్ట్ అని చెప్పినా సరే థియేటర్ వైపు ప్రేక్షకులు చూడలేదు. సరే అని ఆంధ్రా కింగ్ తాలుకా అంటూ కొత్త ప్రయత్నం చేస్తే పాజిటివ్ రివ్యూలు వచ్చాయి. కానీ, ప్రేక్షకులు లేరు. దీనికి కారణం తనకంటూ ఒక ఫ్యాన్ బేస్‌ను క్రియేట్ చేసుకోవడంలో పూర్తిగా విఫలం అయ్యాడు. ఈ మూవీ కోసం మైత్రి లాంటి పెద్ద నిర్మాణ సంస్థ భారీ పెట్టుబడి పెట్టింది. చివరకు నష్టాలను చూసింది. ఇప్పుడు రామ్ ఎలాంటి సినిమా తీస్తే జనాలు చూస్తారనే క్లారిటీ కూడా లేదు. కథ పరంగా ఎలాంటి జోనర్ టచ్ చేసినా సరే.. ఫెయిల్యూర్ వెంటాడుతూనే ఉంది. ఆంధ్రా కింగ్ తాలుకా మూవీకి మంచి టాక్ వచ్చింది. కానీ, అనుకున్నంత రేంజ్‌లో కలెక్షన్స్ లేవు. వరుస పరాజయాల కారణంగా తన సినిమాలకు థియేటర్ మార్కెట్ చాలా వరకు పడిపోయింది. 20 ఏళ్లకు పైగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న ఒక హీరోకు కనీసం రూ. 20 కోట్లు కలెక్షన్స్ కూడా రాకుంటే పరిస్థితి అర్థం అవుతుంది. ఇలాంటి సమయంలో ఓటీటీ మార్కెట్ సంగతి ఎలా ఉంటుందో అందరికీ తెలిసిందే. వార్2తో ఎన్టీఆర్, గేమ్ ఛేంజర్ చిత్రంతో రామ్ చరణ్ కూడా దారుణమైన ట్రోలింగ్ ఎదుర్కొన్నారు. కానీ, వారికి బలమైన ఫ్యాన్ బేస్ ఉంది. దీంతో త్వరగానే బౌన్స్‌బ్యాక్ అయ్యే ఛాన్స్ ఉంది. అయితే, రామ్ పోతినేనికి బలమైన కథతో పాటు సరైన దర్శకుడు దొరికితేనే నిలిదొక్కుకునే అవకాశం



## సంక్రాంతికి ప్రభాస్ 'రాజాసాబ్'.. మూడు గంటల నిడివి హాట్ టాపిక్‌గా మారిందా?


పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం 'రాజాసాబ్' సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అయితే ఈ సినిమాపై మొదటి నుంచి మిశ్రమ అంచనాలే నెలకొన్నాయి. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడటం, విడుదలైన టీజర్, ట్రైలర్‌లు పెద్దగా ఇంపాక్ట్ చూపించకపోవడంతో ప్రేక్షకుల్లో, ముఖ్యంగా అభిమానుల్లో కూడా హైప్ అంతగా కనిపించడం లేదు. ఇదిలా ఉండగా, తాజాగా రాజాసాబ్ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికర సమాచారం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న ఈ హారర్ కామెడీ చిత్రం షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. అయితే షూటింగ్ సమయంలో తీసిన మొత్తం ఫుటేజ్‌ను కలిపితే దాదాపు నాలుగు గంటలకు పైగా వచ్చిందని ఇండస్ట్రీ వర్గాల సమాచారం. దీంతో ఎడిటింగ్ టేబుల్‌పై భారీ కత్తెర పడినట్లు తెలుస్తోంది. ఎంత ఎడిటింగ్ చేసినా సినిమా నిడివి మూడు గంటల 15 నిమిషాల కంటే తక్కువకు రావడం కష్టమయ్యిందట. చివరికి దర్శకుడు మారుతి, ప్రభాస్ కలిసి చర్చించుకుని మూడు గంటల 10 నిమిషాల నిడివి వద్ద ఫైనల్ కట్‌ను లాక్ చేసినట్లు సమాచారం. 'రాజాసాబ్' ఒక హారర్ కామెడీ ఎంటర్‌టైనర్ కావడంతో పాటు ప్రభాస్%-%హీరోయిన్లపై పాటలు, కామెడీ ట్రాక్స్ ఎక్కువగా ఉంటాయని టాక్. ఇలాంటి జానర్ సినిమాకు మూడు గంటల పది నిమిషాల నిడివి ప్రేక్షకులను థియేటర్లలో కూర్చోబెట్టగలదా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఒకప్పుడు ఎన్టీఆర్, ఏఎన్నార్ కాలంలో నాలుగు గంటలు, మూడున్నర గంటల సినిమాలు సాధారణంగా ఉండేవి. కానీ ఇప్పటి ప్రేక్షకుల అభిరుచులు పూర్తిగా మారిపోయాయి. గత కొంతకాలంగా మళ్లీ మూడు గంటలకు పైగా నిడివి ఉన్న సినిమాలు వస్తున్నప్పటికీ, అవి కంటెంట్ బలంగా ఉన్నప్పుడే ప్రేక్షకులను మెప్పిస్తున్నాయి. రాజాసాబ్ సినిమాపై ప్రస్తుతం ఫ్యాన్స్ కూడా పెద్దగా అంచనాలు పెట్టుకోవడం లేదు. అయినప్పటికీ ప్రభాస్ స్టార్ పవర్, సంక్రాంతి సీజన్ అడ్వాంటేజ్ కలిసి వస్తే సినిమా ఎలా నిలబడుతుందో చూడాలి. ముఖ్యంగా మూడు గంటల నిడివి ప్రేక్షకుల సహనాన్ని పరీక్షించనుందా? లేక మారుతి కథనం, ప్రభాస్ కామెడీ టైమింగ్‌తో టైమ్ ఫ్లై అయిపోతుందా? అన్నది రిలీజ్ తర్వాతే తేలాల్సి ఉంది. మొత్తానికి, సంక్రాంతికి రాబోతున్న 'రాజాసాబ్' సినిమా నిడివి ఇప్పుడు కొత్త చర్చకు తెరలేపింది. ఈ మూడు గంటల ప్రయాణం ప్రభాస్ ఫ్యాన్స్‌కు ఫుల్ మీల్స్ అవుతుందా? లేక భారంగా మారుతుందా? అనేది ఆసక్తికరంగా మారింది.

## 'నన్ను మీరే కాదు... ఎవ్వరూ పట్టుకోలేరు'




అమ్మిత్ రావ్, పర్వేజ్ సింబా, ప్రకాశ్ తుమినాడ్, రవి భట్, సంగీత లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం 'జిన్'. చిన్మయ్ రామ్ దర్శకత్వంలో నిఖిల్ ఎం. గౌడ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 19న రిలీజ్ కానుంది. 'జిన్ అనేది ఉండుంటే ఒకసారి వచ్చి నా చేతిని టచ్ చేయాలి, నన్ను మీరే కాదు... ఎవ్వరూ పట్టుకోలేరు' అనే డైలాగ్స్ ట్రైలర్‌లో ఉన్నాయి. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు అతిథిగా హాజరైన నిర్మాత రాజ్ కందుకూరి మాట్లాడుతూ%-% "థియేటర్స్‌లో కరెక్ట్‌గా భయపెడితే ఆడియన్స్ హారర్ చిత్రాలను ఆదరిస్తారు" అన్నారు. "జిన్' ట్రైలర్ నచ్చింది" అన్నారు సోహెల్ మాట్లాడుతూ .. 'తెలుగు ఆడియెన్స్ అన్ని భాషల చిత్రాల్ని, అన్ని భాషల టెక్నీషియన్లను ఆదరిస్తుంటారు. 'జిన్' ట్రైలర్ నాకు చాలా నచ్చింది. స్పూకీ వరల్డ్ అనే ట్యాగ్ లైన్ బాగుంది. జిన్‌లో గుడ్ జిన్ ఉంటుంది.. బ్యాడ్ జిన్ ఉంటుంది. ట్రైలర్ చూస్తే ఇది బ్యాడ్ జిన్ గురించి చెబుతున్నట్టుగా కనిపిస్తోంది. దర్శక, నిర్మాతలకు మంచి విజయం దక్కాలి. డిసెంబర్ 19న ఈ మూవీని అందరూ చూడండి' అని అన్నారు. దర్శకుడు చిన్మయ్ రామ్ మాట్లాడుతూ .. "మా 'జిన్' కోసం వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మా అందరినీ సపోర్ట్ చేసేందుకు డబ్బులు పెట్టి నిర్మించిన నిఖిల్ గారికి థాంక్స్. మా చిత్రం డిసెంబర్ 19న రిలీజ్ అవుతోంది. ఆడియెన్స్ అందరూ మా మూవీని చూడండి. మీరు పెట్టే డబ్బులకు సరిపడా ఎంటర్టైన్మెంట్ ఇస్తామ'ని అన్నారు.

## హైప్ లేని చిరు 'విశ్వంభర'.. పవర్‌ఫుల్ టీజర్‌ని ప్లాన్ చేస్తున్న మేకర్స్




మెగాస్టార్ చిరంజీవి డ్రీమ్ ప్రాజెక్ట్‌గా భావిస్తున్న అడ్వెంచర్ ఫాంటసీ చిత్రం 'విశ్వంభర' వాయిదా పడిన విషయం తెలిసిందే. రెండేళ్ల క్రితం భారీ అంచనాల మధ్య ప్రారంభమైన ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఇంకా కొనసాగుతున్నాయి. ముందుగా ఈ చిత్రాన్ని 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. ఇందులో భాగంగా విశ్వంభర సినిమా టీజర్‌ను కూడా విడుదల చేశారు. ఈ టీజర్‌లో నాసిరకం విజువల్స్ ఉండడంతో అభిమానుల నుంచి పెద్దఎత్తున్న విమర్శలు వచ్చాయి. దీంతో ఈ సినిమా %ఎఖీశ%పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అద్భుతమైన విజువల్ ఫీస్ట్ అనుభవాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం 2026 సమ్మర్లో విడుదలయ్యే అవకాశం ఉంది. ఇప్పటివరకు, 'విశ్వంభర'పై సాధారణ ప్రేక్షకులు, మెగా ఫ్యాన్స్ నుంచి ఆశించిన స్థాయిలో ఆసక్తి కనిపించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సినిమాపై అంచనాలను భారీగా పెంచేందుకు మేకర్స్ త్వరలోనే పవర్‌ఫుల్ టీజర్ను విడుదల చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ సినిమాతో స్టార్ హీరోయిన్ త్రిష చాలా ఏళ్ల తర్వాత తెలుగు చిత్ర పరిశ్రమలోకి రీ-ఎంట్రీ ఇవ్వనుంది. గతంలో తెలుగులో స్టార్ హీరోలతో అనేక హిట్ చిత్రాల్లో నటించిన త్రిష, కొంతకాలంగా పూర్తిగా తమిళ సినిమాలకే పరిమితమైంది. మెగాస్టార్‌తో ఆమె జోడీ కట్టడంపై ఫ్యాన్స్ ప్రత్యేకంగా ఆసక్తి చూపిస్తున్నారు. ప్రస్తుతం చిరంజీవి నటిస్తున్న మన శంకర్ వర ప్రసాద్ గారు చిత్రం విడుదలైన తర్వాతే, విశ్వంభర ప్రమోషన్స్‌ను భారీ ఎత్తున ప్రారంభించేందుకు ప్లాన్ చేస్తున్నట్లు ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి.

## నాకు ఎవరితోనూ పెళ్లి కాలేదు'.. రూమర్స్‌పై మెహరీన్ ఫైర్..!



టాలీవుడ్ హీరోయిన్ మెహరీన్ ఫిర్జాదా గురించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అక్కర్లేదు. కృష్ణగాడి వీర ప్రేమగాథ మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ పలు సూపర్ హిట్ చిత్రాల్లో నటించింది. వెంకీమామ, వరుణ్ తేజ్ నటించిన ఎఫ్2, ఎఫ్3 సినిమాలతో అభిమానులను మెప్పించింది. అంతేకాకుండా రాజా ది గ్రేట్ చిత్రంలో రవితేజ సరసన కనిపించింది. అయితే సినీతారలపై రూమర్స్ రావడం సహజం. డేటింగ్, పెళ్లి అంటూ ఎప్పుడో ఒకసారి రూమర్స్ వినిపిస్తూనే ఉంటాయి. గతంలో మెహరీన్‌పై కూడా అలాగే వదంతులు వచ్చాయి. మెగా హీరో సాయి ధరమ్ తేజ్‌తో మెహరీన్ ప్రేమలో ఉన్నారంటూ వార్తలొచ్చాయి. ఆ తర్వాత అదంతా ఫేక్ అని తేలిపోయింది. ?అప్పటి నుంచి మెహరీన్ సినిమాలతో బిజీ అయిపోయింది. అయితే తాజాగా మరోసారి మెహరీన్ పెళ్లి అంటూ వార్తలొచ్చాయి. సోషల్ మీడియాలో మరోసారి వైరల్‌గా మారాయి. దీంతో మెహరీన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎలాంటి సమాచారం లేకపోయినా ఇలాంటి వార్తలు రాయడం చూస్తుంటే వింతగా అనిపిస్తోందని ట్వీట్ చేశారు. కేవలం డబ్బుల కోసం పనికిమాలిన వార్తలతో జర్నలిజం పూర్తిగా దెబ్బతినిందని మెహరీన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఈ విషయంపై రెండు ఏళ్లుగా మౌనంగా ఉన్నానని.. నిరంతరం ఇలాంటి వేధింపుల కారణంగా ఈ రోజు మాట్లాడాల్సి వస్తోందని అన్నారు. తాను ఎవరో ఓ వ్యక్తిని పెళ్లి చేసుకున్నట్లు రాశారని మెహరీన్ ఆవేదన వ్యక్తం చేసింది. తాను ఎప్పుడు కలవని వ్యక్తితో పెళ్లయిందని రాయడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించింది. నాకు ఇప్పటి వరకు ఎవరితోనూ పెళ్లి కాలేదు.. నన్ను నమ్మండి అంటూ పోస్ట్ చేసింది. నేను పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నప్పుడు.. ఈ ప్రపంచం మొత్తానికి తెలిసేలా చేసుకుంటానని మెహరీన్ ఫుల్ క్లారిటీ ఇచ్చేశారు. ఈ ట్వీట్‌తో మెహరీన్ పెళ్లి రూమర్స్‌కు ఇక చెక్ పడినట్లే.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,